## చేనేత కార్మికులసమస్యలు తెలుసుకున్న ఉప్పాల రాము..



**పెడన,అక్టోబరు 30 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గం గుడూరు మండలం కప్పలదొడ్డి గ్రామంలోని మొంథా తుపాను ప్రభావంతో చేనేత మగ్గాల్లోకి నీరు చేరి వారం రోజులుగా ఉత్పత్తి కుంటుపడి గతం లో15 రోజులుగా భారీ వర్షాలతో పనులు లేక ఇబ్బందులు పడుతున్న కార్మికులను పరామర్శించి వారి సమస్యలను నియోజకవర్గం వైసిపి ఇంచార్జ్ ఉప్పాల రాము గురువారం తెలుసుకున్నారు. ముఖ్యంగా కప్పలదొడ్డి గ్రామ చేనేత కార్మికులు ఈ తుఫానుకు పునరావస కేంద్రాల్లో ప్రజలకు ఇస్తున్నటువంటి మూడు వేల రూపాయల నగదు మరియు బియ్యం చేనేత కార్మికులకు అందించటం తో పాటు నేతన్న నేస్తము 25000 కూడా వెంటనే ఇచ్చే ప్రయత్నం చేయాలని రెండు వందల యూనిట్ కరెంట్ సబ్సిడీని అమలు చేయాలని తెలుపటం జరిగింది. అదేవిధంగా కప్పలదొడ్డి గ్రామంలో ఉన్నటువంటి 5 చేనేత సహకార సంఘాల ముఖ్యులు ఈ కప్పలదొడ్డి గ్రామానికి ఉన్న ఇంచుమించు ఐదు కోట్ల బకాయిలు తక్షణమే ఇవ్వని ఎడల సంఘాలు ఉత్పత్తి పూర్తిస్థాయిలో కుంటుపడే స్థితికి రాబోవు రోజుల్లో వచ్చే అవకాశం ఉన్నదని ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాము సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడమే కాదు మీకు లబ్ధి చేకూరేలా ప్రయత్నం చేస్తానని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎంపీపీ సంగా మధు జడ్పీటీసీ వేముల సురేష్ పేరిశెట్టి నాగరాజు పేరిశెట్టి మధు జంపన పకీర్ తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సభ్యులను పరామర్శించిన కూటమి పెద్దలు అధికారులు



**విస్సన్నపేట,అక్టోబరు 30 (వార్తాప్రభ) :** స్థానిక టిడిపి సీనియర్ నాయకులు దివంగత నందమూరి వెంకట్రావు దశదిన కర్మల కార్యక్ర మంలో ఎస్సీ ఎస్టి కమిషన్ చైర్మన్ కొత్తపల్లి శామ్యూల్ జవహర్, మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి తదితరులు పాల్గొని ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు వల్లమూడి చంటి, మాచిన అరవింద్, కాకర్ల అప్పారావు, నందమూరి మౌని రామ్ తదితరులు పాల్గొన్నారు.

## బాపులపాడు వీరవల్లి గ్రామంలో తహిసిల్దార్ మురళీకృష్ణ ప్రత్యేక చొరవ తో ఆధార్ కార్డులు పంపిణీ




**హనుమాన్ జంక్షన్,అక్టోబరు 30 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం వీరవల్లి గ్రామంలోని ముంథా తుఫాన్ పునరావాస కేంద్రాల్లో ఉన్న వరద బాధిత కుటుంబాలకు అధార్ కార్డు లేకపోవడంతో బాపులపాడు తహిసిల్దార్ ప్రత్యేక చొరవ తీసుకుని గుడివాడ ఆర్డీవో దృష్టికి తీసుకువెళ్లడంతో అయన అదేశాలు ప్రకారం ప్రత్యేక అధార్ క్యాంపు నిర్వహిస్తున్నారు. వీరవల్లి గ్రామంలోని ఏలూరు కాల్వ గట్ల పై డేరాలు వేసుకుని జీవనం సాగిస్తున్నారు వీరికి ఎన్నో ఏళ్లు నుంచి అధార్ కార్డు నమోదు కాలేదు. మొత్తం నాలుగు కుటుంబాలు మొత్తం 14 మందికి అధార్ క్యాంపు ద్వారా కొత్త అధార్ ధృవీకరణ పత్రాన్ని పొందారు. కొత్త అధారు కార్డులను తహసిల్దార్ మురళీకృష్ణ చేతులు మీదుగా బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రంలో బాపులపాడు తహసిల్ధార్ మురళీకృష్ణ, వీరవల్లి ప్రాధమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ కిరణ్మయి, వీఆర్వో సునీల్ కుమార్, వీఆర్ ఏ కోటేశ్వరరావు , వెల్ఫేర్ అసిస్టెంట్ నన్నారావు , అధార్ అపరేటర్లు పాల్గొన్నారు.

## నవ వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే డా. వల్లభనేని వంశీ



**గన్నవరం,అక్టోబరు 30 (వార్తాప్రభ) :** ఉంగుటూరు మండలం, ఉంగు టూరు గ్రామానికి చెందిన శ్రీ గంట ప్రసాద్ కుమార్తె చి. సౌ. సత్య వెంకట లక్ష్మి మరియు చి. వినయ్ కుమార్ ల వివాహ వేడుక గురువా రం రోజున కనుల పండుగగా జరిగింది. ఈ వివాహ మహోత్స వంలో గన్నవరం మాజీ శాసనసభ్యులు డా. వల్లభనేని వంశీ పాల్గొన్నారు. వధువు సత్య వెంకట లక్ష్మి మరియు వరుడు వినయ్ కుమార్ లను ఆశీర్వదించడానికి విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి వధూవరుల కుటుంబ సభ్యులు సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డా. వంశీ మోహన్ నూతన వధూవరులను ఆశీర్వదించి, వారికి శుభాకాంక్షలు తెలిపారు. వారి వైవాహిక జీవితం సంతోషంగా, సుఖసంతోషాలతో నిండి ఉండాలని మనసారా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో వధూవరుల బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు మరియు స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని, నూతన జంటను ఆశీర్వదించారు.

## అపోలో హాస్పటల్లో బ్రెయిన్ స్ట్రోక్ అత్యున్నత చికిత్స..




**కాకినాడ,అక్టోబరు 30 (వార్తాప్రభ) :** అపోలో హాస్పిటల్ లో వరల్డ్ స్ట్రోక్ డే సందర్భంగా అవగాహనా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రముఖ న్యూరో ఫిజీషియన్ డాక్టర్ కాండ్రేగుల శివరాం గాంధీ మాట్లాడుతూ బ్రెయిన్ స్ట్రోక్ కోసం ప్రజలందరికి అవగాహన కల్పించారు, ఈ బ్రెయిన్ స్ట్రోక్ ఎలా గుర్తించాలి జాగ్రత్తలు ఎలా తీసుకోవాలి అసలు స్ట్రోక్ అంటే ఏమిటీ దాని లక్షణాలు ఎలా ఉంటాయి నియంత్రనా చర్యలు కోసం సూచనలు ఇవ్వడం జరిగింది. ఆహారపు అలవాట్లు మార్చుకోవాలని బీపీ షుగర్ థైరాయిడ్ ఒబిసిటీ ఉన్నవాళ్లు నియంత్రణలో పెట్టుకుంటే ఇలాంటి బ్రెయిన్ స్ట్రోక్ బారిన పడకుండా కాపాడుకోవచ్చు అని వివరించారు. బ్రెయిన్ స్ట్రోక్ వచ్చిన మొదటి నాలుగు గంటల లోపు న్యూరో ఫిజీషియన్ కన్సల్టేషన్ తీసుకుంటారో వాళ్లని పక్షవాతం బారిన పడకుండా కాపాడుకోవచ్చు అన్నారు. ప్రజలందరికీ అవగాహన కల్పిస్తే చాలా వరకు ఈ బ్రెయిన్ స్ట్రోక్ బారిన పడకుండా మనం కాపాడుకోవచ్చునన్నారు. ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ బ్రెయిన్ స్ట్రోక్ వచ్చినప్పుడు సమీపంలోని హాస్పిటల్ కి వెళ్లి న్యూరో ఫిజీషియన్ కన్సల్టేషన్ చేయడం వల్ల బ్రెయిన్ స్ట్రోక్ ని అరికట్టవచ్చు ఒకవేళ ఆది గనక ఆలస్యం జరగడం వల్ల బ్రెయిన్ స్ట్రోక్ తోనే కాకుండా బ్రెయిన్ హేమరాజిక్ కు దారి తీయవచ్చని అన్నారు. ఈ సందర్భంగా అపోలో హాస్పిటల్స్ మేనేజ్మెంట్ ప్రజలందరికీ అపోలో హాస్పిటల్స్ లో 24/7 మా డాక్టర్స్ అందుబాటులో ఉంటారని ఆదివారం కూడా ఓపి చూడబడుతుందని ప్రజలందరూ ఈ బ్రెయిన్ స్ట్రోక్ గురించి అవేర్నెస్ తెలుసుకుని ముందు జాగ్రత్తలు తీసుకుని సకాలంలో వైద్యుని సంప్రదించి ఈ బ్రెయిన్ స్ట్రోక్ బారిన పడకూడదని మేనేజ్మెంట్ తరపున యూనిట్ మార్కెటింగ్ హెడ్ అంజిబాబు బిజిఎం ఆపరేషన్స్ జివిఆర్ మూర్తి డిప్యూటీ మెడికల్ సుపేరేండెంట్ డాక్టర్ మనీషారోన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అపోలో హాస్పిటల్ న్యూరో ఫిజీషియన్ డాక్టర్ కే శివరాం గాంధీ, న్యూరో సర్జన్ డాక్టర్ ఎం వి వి కిరణ్ కుమార్, అపోలో హాస్పిటల్స్ సీ ఓ ఓ డాక్టర్ రెడ్డప్ప రెడ్డి, డిప్యూటీ మెడికల్ సూపర్నెంట్ డాక్టర్ మని షారోన్, అపోలో హాస్పిటల్స్ యూనిట్ మార్కెటింగ్ హెడ్ ఎన్ అంజిబాబు, డీజీఎం ఆపరేషన్స్ జివిఆర్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## తువ్వ కాలువ గండ్లను పూడ్చకపోవడం వల్లనే రైతులకు అపారమైన నష్టం

### -వైయస్ఆర్ సీపీ ఇన్ ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు

**పెనుగంచిప్రోలు,అక్టోబరు 30 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మునేరు వద్ద జిల్లా కలెక్టర్ లక్ష్మీ శ, విజయవాడ సీపీ రాజశేఖర్ బాబు లను వైయస్ఆర్ సీపీ శ్రేణులు కలిశారు. మెంథా తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలనీ పెనుగంచిప్రోలు మండల పరిధిలోని ముచ్చింతాల, అనిగండ్లపాడు, గుమ్మడిదుర్రు, వెల్దుర్తిపాడు గ్రామాల పరిధిలో గల తువ్వ కాలువ గత సంవత్సవం ఆగస్ట్ నెలలో వచ్చిన వరదలకు కోతకు గురై 45 చోట్ల గండి పడి పొలాలపై ఇసుక మేట వేసిన సంగతి తెలిసినదే, ఈ తువ్వ కాలువ గండ్లను ఇప్పటివరకు పూడ్చకపోవడం వల్లనే రైతులకు అపారమైన నష్టం వాటిల్లుతుందని వైయస్ఆర్ సీపీ జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్ ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు అన్నారు. గురువారం పెనుగంచిప్రోలు గ్రామంలో మునేరు వరద ప్రవాహ ప్రాంతాలను ఆయన స్థానిక వైయస్ఆర్ సీపీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సంధర్భంగా పెనుగంచిప్రోలు మునేరు వద్ద ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీ శ, విజయవాడ సీపీ రాజశేఖర్ బాబు లను వైయస్ఆర్ సీపీ నాయకులతో కలిసి రైతు ఆవేదన తెలిపారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ తువ్వ కాలువ గండ్లను పూడ్చమని గతంలో కూటమి ప్రభుత్వానికి ఎన్నిసార్లు విన్నవించుకున్న పట్టించుకునే నాధుడే లేడని ఆగ్రహం వ్యక్తం చేశారు. తువ్వ కాలువ గండ్లను ఇప్పటికీ పూడ్చకపోవడం వల్లనే రైతులు నష్టపోతున్నారని అన్నారు. గత డిసెంబర్ నెలలో మచిలీపట్నంలో జరిగిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో పెనుగంచిప్రోలు మండల జడ్పీటీసీ, ఎంపీపీ లు తువ్వ కాలువ సమస్య ను ప్రస్తావించగా సాక్షాత్తు ఏపీ మంత్రి కొల్లు రవీంద్ర రానున్న 2 నెలల్లో తువ్వ కాలువ గండ్లు పుడుస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఇప్పటికి సంవత్సరం కావొస్తున్న కూటమి




ప్రభుత్వంలో చలనం లేదని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ఇప్పటికైన తువ్వ కాలువ గండ్లను పూడ్చి రైతులను ఆదుకోవాలని, అదేవిధంగా జగ్గయ్యపేట నియోజకవర్గంలో మెంథా తుఫాన్ కారణంగా నష్టపోయిన వరి, మిర్చి, పత్తి పంటల రైతాంగాన్ని ఆదుకోవాలని అధికారులను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మండవ శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర ఎం.పీ.పీ ల సంఘం అధ్యక్షులు మార్కపూడి గాంధీ, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి బత్తుల రామారావు, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కన్నమాల శామ్యూల్, జిల్లా కార్యదర్శి మాతంగి నాగబాబు, జీల్లా బిసి సెల్ ఉపాధ్యక్షులు చేని రాంబాబు జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కోనంగి ముక్కంటి , నియోజకవర్గ రైతు విభాగ అధ్యక్షులు కనగాల రమేష్, నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు డేంరగుల శ్రీనివాస్, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ తమ్మిశెట్టి సోమయ్య, బొజ్జ సాయి తదితరులు పాల్గొన్నారు.

## మోంథా తుపాన్ బాధితులకు కేటీసీ సాయం



**కాకినాడ,అక్టోబరు 30 (వార్తాప్రభ) :** మోంథా తుపాన్ ప్రభావంతో కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలోని ఉప్పాడ పరిసర ప్రాంతాల్లో సముద్ర కోతకు గురై తీవ్ర నష్టం చవిచూసిన సుమారు 150 కుటుంబాలకు కేటీసీ విద్యా సంస్థ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కేటీసీ విద్యా సంస్థ అధినేత డాక్టర్ ప్రవీణ్ చక్రవర్తి, ఆయన సోదరి సౌమ్య, సోదరుడు సోనీ పాల్గొని బాధిత కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ తుపాన్ వల్ల నష్టపోయిన కుటుంబాలకు మా వంతు సహకారంగా కేటీసీ విద్యా సంస్థ తరపున నిత్యావసర సరుకులు అందించామన్నారు. ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికీ అండగా నిలవడం మా సంస్థ ధ్యేయమని తెలిపారు. సోనీ మాట్లాడుతూ కరోనా సమయంలో కూడా అనేక గ్రామాల్లో వందలాది కుటుంబాలకు ఆహారం, నిత్యావసర సరుకులు అందించామని, సేవా కార్యక్రమాల్లో కేటీసీ ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. డాక్టర్ రమ్య మాట్లాడుతూ తుపాన్ ప్రభావిత ప్రాంతాల్లో అవసరమైన మందులు, ప్రాథమిక వైద్య సాయం, ఆరోగ్య సేవలను అందించేందుకు ఏర్పాట్లు చేశామని,. అవసరమైన మందులు బాధితులకు అందజేయబడతాయన్నారు వంశి మాట్లాడుతూ కాకినాడ కలెక్టర్, మునిసిపల్ కమిషనర్ సూచనల మేరకు, నవంబర్ 1న కేటీసీ క్యాంపస్, ఉండూరు వద్ద గుర్తించబడిన 500 గర్భిణీలకు ఆరోగ్య కిట్లు పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జమ్ము (జనతా ఫౌండేషన్), పీటర్ (AID ఎన్జీవో), జే (జనవికాస), ప్రవీణ్ (జేవీఎస్) పాల్గొని బాధిత ప్రాంతాలను సందర్శించి అత్యవసర సహాయం అవసరమైన కుటుంబాలను గుర్తించారు. ఈ కార్యక్రమంలో కేటీసీ విద్యా సంస్థ ప్రతినిధులు, సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 28 నుండి డిసెంబర్ 23 వరకు నవదిన ప్రార్థనలు, దివ్య బలి పూజలు



**గన్నవరం,అక్టోబరు 30 (వార్తాప్రభ) :** క్రీస్తు జయంతి సందర్భంగా కేసరపల్లి గ్రామంలో పునీత అంతోని వారి పుణ్యక్షేత్ర దేవాలయము నందు ఈనెల అక్టోబర్ 28 నుండి డిసెంబర్ 23 వరకు పునీత అంతోని వారి పేరిట 9 మంగళవారం నవదిన ప్రార్థనలు దివ్యబలిపూజలు సమర్పించబడును. మొదటి మంగళవారము విజయవాడ మేత్రాసన గురువులు కేసరపల్లి విచారణ పూర్వ గురువులు రెవ.ఫాదర్ పి.కె జోసఫ్ గారు దివ్యబలిపూజను సమర్పించి తొమ్మిది మంగళవారం నవదిన ప్రార్థనలో ప్రారంభించారు. అనంతరం మంగళవారం నవదిన ప్రార్థనలకు సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ దివ్యబలిపూజ లో కేసరపల్లి విచారణ కర్తలు రెవ.ఫాదర్ కిషోర్,వరంగల్ మేత్రాసన గురువులు బాలస్వామి, సంఘపెద్దలు, మరియదళసభ్యులు, యువతీ యువకులు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రార్థన నిర్వహించారు. నవంబర్ 4వ తారీఖున విజయవాడ మేత్రాసన పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ మహాఘన వహించిన తెలగతోటి జోసఫ్ రాజారావు చే పాదవాపురములో ఇటలీ దేశం పునీత అంతోని వారి (సమాధి) ప్రధాన దేవాలయం నుండి తీసుకుని వచ్చిన పునీత అంతోని వారి స్వరూపము 4వ తారీఖున 6: 30గం లకు ప్రతిష్టించెదరు,కావున భక్తులు అందరూ అధిక సంఖ్య లో పాల్గొన్నాలని కేరసపల్లి విచారణ గురువులు ఫాదర్ కిషోర్ తెలియచేశారు.

## పూర్తి అయిన కోటి సోమవారం పూజలు



**విస్సన్నపేట,అక్టోబరు 30 (వార్తాప్రభ) :** కార్తీక మాసంలో శ్రవణా నక్షత్రం ఉన్న రోజు కోటి సోమవారంగా పరిగణించబడుతుందని వేద పండితులు తెలియజేస్తున్నారు. అక్టోబర్ 29 సాయంత్రం ఐదు గంటల 30 నిమిషాల నుండి వేదఅక్టోబర్ 30వ తేదీ సాయంత్రం 6:30 వరకు ఉన్న సమయంలో మహా శివునికి కార్తీక సోమవారం పూజలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సమయం సోమవారం కాకపోయినా శ్రావణ నక్షత్రం ఉన్నందున పుణ్యఫలితంలో ఎలాంటి తేడా ఉండదు అన్నారు. శివకేశవులకు అత్యంత పీతకరమైందని శ్రవణా నక్షత్రం అంటే ఆధ్యాత్మికపరంగా ఎంతో పవిత్రమైందని కార్తీక మాసంలో సోమవారాలు ఉపవాసం ఉండటం ఆనవాయితీ అని శ్రవణా నక్షత్రం సమయంలో పూజలు నిర్వహించడం వలన కోటి సోమవారాలు చేసిన ప్రతిఫలం దక్కుతోందని ఆయువు ఆరోగ్యం వ్యాపార వాణిజ్య రాజకీయాల ఎదుగుదలకు పరమపద సోపానమని సర్వత్రా వినిపిస్తుంది.

## పంట నష్టం నమోదు

### -వ్యవసాయ శాఖ ఏడి శశికళ



**విస్సన్నపేట,అక్టోబరు 30 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు పంట నష్టం నమోదు చేయటం జరిగిందని వ్యవసాయ శాఖ ఏడి శశికళ తెలియజేశారు. వరి 100 హెక్టార్లు, మినుము 0.8 హెక్టార్లు పంట నష్టం నమోదు చేయబడినది అని నష్టపోయిన రైతుల పూర్తి నివేదిక తయారు చేస్తున్నమని చెప్పారు. గురువారం సాయంత్రం వరకు 221 మంది రైతులకు సంబంధించి పుట్రెల, వేమిరెడ్డిపల్లి, కొర్లమండ బాడవ పొలాలలో వరి నష్టం వాటిల్లింది ఆమె చెప్పారు.

## ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీకి తీవ్ర అవమానం



**కాకినాడ,అక్టోబరు 30 (వార్తాప్రభ) :** కాకినాడ కుంభాభిషేకం బీచ్ వద్ద మత్స్యకారులకు ప్రభుత్వం ప్రకటించిన సహాయం అందచేసేందుకు గురువారం కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) తో పాటు అధికారులు, నాయకులు వెళ్లారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీని మాత్రం వేదిక పైకి పిలవలేదు. దీంతో ఆమె ఆగ్రహం వ్యక్తం చేసి అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఎవరి ఆదేశాలు పాటిస్తున్నారు? ప్రోటోకాల్ ఏమైందని అధికారులపై ఆమె ఆగ్రహించారు. ఎమ్మెల్సీ పద్మశ్రీ వెళ్లిపోవడానికి తన కారులోకి వెళ్ళగా రావాలంటూ అధికారులు, టీడీపీ చోటా నాయకులు కోరారు. స్థానిక నాయకులను పిలిచిన తర్వాత చివరిలో తాను వెళ్ళిపోతున్నానని తెలిసి పైకి పిలిచారు అంటూ ఆమె వారిపై అసహనం వ్యక్తం చేశారు. ఆమె భర్త నారాయణరావుని రావాలని కోరినా ఆయన కూడా ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఇక్కడ ఎవరి చరిత్ర ఏమిటో నాకు అంతా తెలుసు అంటూ ఆయన కూడా ఎమ్మెల్సీ కారులోకి వెళ్లి అక్కడ నుంచి వెళ్లిపోయారు.

## పెదతుమ్మిడిలో డ్రైన్ ల మరమ్మతులకు కాగిత శ్రీకారం



**పెడన,అక్టోబరు 30 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గం శాసన సభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ బంటుమిల్లి మండలం పెద్దతుమ్మిడి గ్రామంలో మొంథా తుఫాను కారణంగా డ్రైన్లు పంట కాలవలలో పేరుకుపోయిన తుడు గురపడెక్క తొలగించే పనిని గురువారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు . గ్రామాల్లో మొంథా తుఫాను తీవ్రతతో దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించి ఇప్పటివరకు జరిగిన నష్టం పై ఉన్నతాధికారులతో ఆరాతిశారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా పునరుద్ధరణపై అధికారులను ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ డీసీ చైర్మన్ బొర్రా కాశీ మండల గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మునిగిన పొలాలను పరిశీలించిన వ్యవసాయ శాఖ అధికారులు



**పెనుగంచిప్రోలు,అక్టోబరు 30 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండలంలోని ముళ్ళపాడు గ్రామంలో మొంతా తుఫాన్ కారణంగా కురిసిన వర్షాలకు మునిగిన పొలాలను జగ్గయ్యపేట వ్యవసాయ సహాయ సంచాలకులు (ఎ. డి. ఎ ) సి హెచ్. భవానీ, మండల వ్యవసాయ అధికారి బీ.రామసుబ్బారెడ్డి మరియు కృషి విజ్ఞాన కేంద్ర, గరికపాడు శాస్త్రవేత్తలు డా. కె. లక్ష్మీ కళ డా.టి. జస్వంత్ రెడ్డి, డా. ఐ. వెంకట రెడ్డి సందర్శిచడం జరిగింది. ఈ సందర్శనలో కృషి విజ్ఞాన కేంద్రం, గరికపాడు ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్. కే. లక్ష్మీ కళ మిరప పంట లో వాలిపోయిన మొక్కలను జాగ్రత్తగా నిలబెట్టి మొదలు చుట్టూ మట్టిని ఎగదోయాలని తరువాత మొక్కల తలలు వాల్చినట్లయితే వెంటనే లీటర్ నీటికి 10 గ్రాముల యూరియా కలిపిన ద్రావణాన్ని వారంలో రెండు సార్లు పిచికారి చేసుకోవాలని తెలిపారు. జగ్గయ్యపేట మండల వ్యవసాయ సహాయ సంచాలకులు సి హెచ్ భవాని పత్తిలో కాయ కుళ్లు ను తగ్గించడానికి లీటర్ నీటికి మూడు గ్రాముల కాపర్ ఆక్సీ క్లోరైడ్ (సి.ఓ.సి)ం 0.1 గ్రాముల స్ట్రెప్టోసైక్లిన్ మొక్కల కింద భాగం మరియు పచ్చటి కాయలు తడిచేలా పిచకారి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెనుగంచిప్రోలు మండల వ్యవసాయ అధికారి బి. రామసుబ్బారెడ్డి, కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్తలు డా.టీ. జశ్వంత్ రెడ్డి, డా. ఐ. వెంకటరెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## పిఠాపురంలో బారీ వర్షం..



**పిఠాపురం,అక్టోబరు 30 (వార్తాప్రభ) :** పిఠాపురంలో గురువారం ఉదయం బారి వర్షం నమోదైంది. బారి వర్షం కారణంగా లోతట్టు ప్రాంతాలన్ని జలమయం అయ్యాయి. డ్రైనేజ్ వ్యవస్థ సరిగ్గా లేకపోవడంతో రోడ్లు మీద నీరు తిష్ట వేసింది. లోతట్టు ప్రాంతాల్లో నివాసం ఉంటున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు.



ఎన్టీఆర్ జిల్లా, మైలవరం మండలంలోని చంద్రగూడెం గ్రామ పరిధిలో తుఫాన్ కారణంగా దెబ్బతిన్న పంట పొలాలను డ్రోన్ ద్వారా సర్వే నిర్వహిస్తున్న అధికారులు. ఈ కార్యక్రమంలో మండల రెవిన్యూ సర్వేయర్ నాగరాజు, పిఏసిఎస్ (PACS) చైర్మన్ మోర్ల వెంకట రోశాలు, గ్రామ రైతులు ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

-మైలవరం,అక్టోబరు 30 (వార్తాప్రభ) :

## దివంగత సూర్య కుటుంబ సభ్యులను పరామర్శించిన కార్పొరేటర్ ఉప్పలపాటి



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 30 (వార్తాప్రభ):**హైదరాబాద్ నుంచి బెంగుళూరు వెళ్తున్న వోల్వో బస్ కర్నూల్ వద్ద దగ్ధం అయినా ప్రమాదంలో గాయపడిన మియాపూర్ డివిజన్ పరిధిలోని ప్రజా షెల్టర్ అపార్ట్మెంట్స్ లో నివాసితులైన సూర్యను స్థానిక నాయకులు అపార్ట్మెంట్స్ అసోసియేషన్ సభ్యులతో కలసి పరామర్శించిన మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్.ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ బస్ ప్రమాదంలో గాయపడిన సూర్యను పరామర్శించడం జరిగినది అని,ప్రమాద సమయంలో సూర్య తనకు గాయాలు అయినా తోటి వారిని కాపాడినందుకు సూర్యను అభినందించారు,వారిని రక్షించే సమయంలో తన రెండు కళ్ళకు గాయాలు కావడం జరిగినది అని, సరైన వైద్యం తీసుకోవాలని సూచించారు,ప్రభుత్వం తరుపున సూర్యకు కావలసిన సహాయ సహకారాలు అందిస్తామని కార్పొరేటర్ శ్రీకాంత్ తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ప్రతాప్ రెడ్డి, దామోదర్ రెడ్డి,నరేందర్ రెడ్డి, కాసర్ల శ్రీనివాస్,గోపాల కృష్ణ, శివారెడ్డి,శంకర్,శివయ్య,శివ ముదిరాజ్,రాయుడు,జయమ్మ తదితరులు ఉన్నారు

## కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే కూన



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 30, (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని బాచుపల్లి లో ఆగం పండు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయాన్ని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యతిధిగా పాల్గొని తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయికుమార్, టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి భూపతిరెడ్డి తో కలిసి నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దూసక గిరి, కాసాని మహేష్ ముదిరాజ్, కేశం నరేష్, రాపోలు బాలు, నవీన్, రాజేష్, మహమ్మద్ షకీల్, నందిగామ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల గుత్తేదారిపై కఠిన చర్యలు

**అదిలాబాద్ అక్టోబర్ 30: :(వార్తా ప్రభ ప్రతినిధి).**సోనాల మండలం కౌఠ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం సందర్భంగా లబ్ధిదారుడిపై దాష్టీకం చేసిన గుత్తేదారు విషయంలో కఠిన చర్యలు తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ రాజార్షి షా ఒక ప్రకటనలో తెలిపారు.ఈ ఘటనపై బోథ్ పోలీసు స్టేషన్లో ఎఫ్ఐఆర్ నం.201/2025 నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. గుత్తేదారు ప్రవర్తనను తీవ్రంగాపరిగణించి,అతన్ని ఇందిరమ్మ హౌసింగ్ పనుల నుండి తొలగించి బ్లాక్‌లిస్ట్ చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు.

## వరి కోతలు వాయిదా వేసుకోవాలి

**రాజన్న సిరిసిల్ల టౌన్, అక్టోబర్ 30: :(వార్తా ప్రభ ప్రతినిధి)**అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కచ్చితంగా టార్పాలిన్లు అందజేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామంలో ప్యాక్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఇంఛార్జి కలెక్టర్ గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో ధాన్యం కుప్పలు, వడ్ల తేమ శాతం పరిశీలించి, రైతుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు.


**మహారాజశ్రీ 7వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, విజయవాడ**
**ఓ.ఎస్. నెం. 200/2024**
Between :-
ఎస్.కె. హుస్సేన్ ... వాది
And
ఎస్.కె. నాని మరియు ఇతరులు ... ప్రతివాదులు
To :-
**డిఫెన్‌డెంట్/ప్రతివాది నెం. 2 :-**
దన్నె అర్జునుడు, తండ్రి : వెంకటరత్నం, నివాసం : డో.నెం. 29-1446/2, నేరేడ్‌మెట్, హను మాన్ టెంపుల్ దగ్గర, వెస్ట్‌రోడ్ 2, కాకతీయ నగర్, రామకృష్ణాపురం, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం.
పై నెంబరు కేసులో 2వ డిఫెన్‌డెంట్/ప్రతివాది నెం. 2 అయిన మీ హాజరు నిమిత్తం పై తెలిపిన శ్రీ గౌరవనీయులైన కోర్టు వారు ది.07-11-2025వ తేదికి వాయిదా వేసి ఉన్నారు. కావున వాయిదా రోజున అనగా ది. 07-11-2025వ తేదీన ఉదయం గం. 10-30 ని.లకు మీరు గానీ, మీ తరపు న్యాయవాది గారి ద్వారా గానీ పై కోర్టు ఎదుట హాజరై మీ యొక్క ఆక్షేపణలు ఏమైనా వున్న యెడల శ్రీ కోర్టు వారికి తెలుపు కొనగలరు. లేని యెడల శ్రీ కోర్టు వారు పై నెంబరు కేసును మీ పరోక్షముగా తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.
**వాయిదా తేది : 07-11-2025**
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)
ఇట్లు
**వి. దుర్గా మహేంద్ర**
**కె. శశికళ**
అడ్వకేట్స్, విజయవాడ
27-10-2025



**మహారాజశ్రీ 7వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, విజయవాడ**
**ఐ.ఎ. నెం. 758/2024**
**ఇన్**
**ఓ.ఎస్. నెం. 200/2024**
Between :-
ఎస్.కె. హుస్సేన్ ... పిటీషనర్/వాది
And
ఎస్.కె. నాని మరియు ఇతరులు ... రెస్పాండెంట్స్/ప్రతివాదులు
To :-
**రెస్పాండెంట్ నెం. 2 :-**
దన్నె అర్జునుడు, తండ్రి : వెంకటరత్నం, నివాసం : డో.నెం. 29-1446/2, నేరేడ్‌మెట్, హను మాన్ టెంపుల్ దగ్గర, వెస్ట్‌రోడ్ 2, కాకతీయ నగర్, రామకృష్ణాపురం, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం.
పై నెంబరు కేసులో 2వ రెస్పాండెంటు అయిన మీ హాజరు నిమిత్తం పై తెలిపిన శ్రీ గౌరవనీయులైన కోర్టు వారు ది.07-11-2025వ తేదికి వాయిదా వేసి ఉన్నారు. కావున వాయిదా రోజున అనగా ది. 07-11-2025వ తేదీన ఉదయం గం. 10-30 ని.లకు మీరు గానీ, మీ తరపు న్యాయవాది గారి ద్వారా గానీ పై కోర్టు ఎదుట హాజరై మీ యొక్క ఆక్షేపణలు ఏమైనా వున్న యెడల శ్రీ కోర్టు వారికి తెలుపు కొనగలరు. లేని యెడల శ్రీ కోర్టు వారు పై నెంబరు కేసును మీ పరోక్షముగా తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.
**వాయిదా తేది : 07-11-2025**
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)
ఇట్లు
**వి. దుర్గా మహేంద్ర**
**కె. శశికళ**
అడ్వకేట్స్, విజయవాడ
27-10-2025


# తెల్ల కోటు... స్వచ్ఛతకు నిదర్శనం!!

**● సిమ్స్ కాలేజిలో వైట్ కోట్ వేడుక ● విద్యార్థులు కష్టపడి చదివి ప్రజలకు సేవ చేయాలి ● వైద్య వృత్తి అత్యంత పవిత్రమైంది ● జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**







**పెద్దపల్లి/ గోదావరిఖని: అక్టోబర్ 30 (వార్తాప్రభ ప్రతినిధి)** తెల్ల కోటు స్వచ్ఛతకు ప్రతీకగా నిలుస్తుందని, వైద్య విద్యార్థులు కష్టపడి చదివి ప్రజలకు సేవ చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. ఈ మేరకు గురువారం సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (సిమ్స్) కళాశాలలో 2025 బ్యాచ్ వైద్య విద్యార్థులకు నిర్వహించిన వైట్ కోట్ సెర్మనీలో పాల్గొని విద్యార్థులకు తెల్ల కోటులు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...... వైద్య వృత్తి పవిత్రమైందని, నిస్వార్థంగా సమాజానికి సేవలు అందించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం రీజినల్ మెడికల్ ఆఫీసర్ (ఆర్ఎంఓ) డాక్టర్ రాజు విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం డాక్టర్ రాజు మాట్లాడుతూ.....మెడికల్ కళాశాలలో వైట్ కోట్ వేడుక అనేది వైద్య విద్యార్థులు తమ వైద్య ప్రయాణాన్ని ప్రారంభించే ఒక ముఖ్యమైన ఆచారం అని తెలిపారు. ఈ వేడుకలో, విద్యార్థులు తమ మొదటి తెల్ల కోటును ధరిస్తారు అని తరచుగా "హిప్పోక్రటిక్ ప్రమాణం" వంటి ప్రతిజ్ఞ చేస్తారు అని, ఇది నైతికత, కరుణ, వృత్తి నైపుణ్యంతో కూడిన వైద్య సేవకు వారి నిబద్ధతను సూచిస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నరేందర్, ప్రొఫెసర్లు, లెక్చరర్ డాక్టర్ లావణ్య, డాక్టర్ ప్రదీప్ చంద్ర, డాక్టర్ భాను, డాక్టర్ ఫరీద్, డాక్టర్ అనూష, డాక్టర్ శిరీష, అధిక సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మొంథా తుఫాను కారణంగా దెబ్బతిన్న పంటలను పరిశీలించిన ఏఐకేఎస్ నాయకులు

**రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి చంద్ర, నరేందర్**





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 30: :(వార్తా ప్రభ ప్రతినిధి)**సుజాతనగర్ ఇటీవల కురిసిన మొంథా తుఫాను ప్రభావం తో సుజాతనగర్ మండలంలో తీవ్రంగా నష్టపోయిన వరి పత్తి మొక్కజొన్న మిర్చిటమాట తదితర పంటలను ఏఐకెఎస్ నాయకులు ఆధ్వర్యంలో పరిశీలించారు ఈ సందర్భంగాభద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు చంద్రా. నరేందర్ మాట్లాడుతూ పంట నష్టపోయిన రైతులకు వెంటనే ప్రభుత్వం పరిహారం ఇవ్వాలని తడిసిన ధాన్యాన్ని పత్తిని తదితర పంటలను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లూరి పాపారావు జిల్లా సహాయ కార్యదర్శి కుమారి వీరహనుమంతరావు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భూక్యా. దస్రు రైతు సంఘం మండల కార్యదర్శి తాళ్లురి ధర్మారావు సిపిఐ మండల నాయకులు మూడు గణేష్ ఆకుల వెంకన్న చింతాల నాగయ్య బొడ్డు కేశవరావు దండు సురేష్ బుక్య రవి తదితరులు పాల్గొన్నారు

# తుఫాను ప్రభావిత పంటలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**రైతులకు పంట రక్షణ, సమీకృత వ్యవసాయం వైపు దృష్టి సారించాలని సూచనలు**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 30: :(వార్తా ప్రభ ప్రతినిధి)** టేకులపల్లి,మండలంలోని తంగిళ్ళ తండా గ్రామంలో బుధవారం తుఫాను ప్రభావంతో దెబ్బతిన్న వరి మరియు పత్తి పంటలను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ప్రత్యక్షంగా సందర్శించి నష్టాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతు గాంధీకి చెందిన వరి పొలాన్ని సందర్శించి పంట పరిస్థితిని సమీక్షించారు. పొలంలో నీరు నిల్వ ఉండటం వల్ల పంట మరింత నష్టానికి గురయ్యే అవకాశం ఉన్నందున వెంటనే నీటి నిల్వను తొలగించి, వరి కోతను త్వరితగతిన చేపట్టాలని రైతులకు సూచించారు. పంట నష్టాన్ని తగ్గించుకోవడమే కాకుండా రైతుల ఆర్థిక స్థితి దెబ్బతినకుండా చూడటం అత్యవసరమని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా రైతులతో మాట్లాడిన కలెక్టర్ పత్తి సాగు చేస్తున్న రైతులు పత్తి అనంతరం మునగ సాగు వైపు దృష్టి సారించాలని సూచించారు. మునగ సాగు చేయడం ద్వారా ఇప్పటికే జిల్లాలో చాలామంది రైతులు అధిక లాభాలను ఆర్జిస్తున్నారని, వారిని ఆదర్శంగా తీసుకొని మునగ సాగు ద్వారా తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందాలని సూచించారు. అదేవిధంగా వరి సాగు చేసే రైతులు, ముఖ్యంగా బోరు సౌకర్యం ఉన్న వారు, సగం భూమిలో ఆయిల్ పామ్ సాగు చేయడం ద్వారా దీర్ఘకాలికంగా అధిక లాభాలు పొందవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు.కలెక్టర్ రైతులకు సమీకృత వ్యవసాయం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. వ్యవసాయం పట్ల సృజనాత్మక దృష్టితో ముందుకు సాగుతూ, పంటలతో పాటు కౌజు పిట్టల పెంపకం, మేకల పెంపకం, గేదెల పెంపకం, చేపల పెంపకం, కూరగాయల సాగు వంటి అనుబంధ జీవనోపాధులను అభివృద్ధి చేసుకోవడం ద్వారా రైతుల ఆదాయం విస్తృతమవుతుందని తెలిపారు. ఈ విధానం ద్వారా వ్యవసాయం స్థిరంగా నిలవడమే కాకుండా రైతుల ఆర్థిక స్థితి కూడా మెరుగుపడుతుందని ఆయన వివరించారు.పంట రక్షణకు తగిన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించడంతోపాటు, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎప్పటికప్పుడు ధాన్యం కొనుగోలు జరుగుతుండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని, ప్రతి రైతు సమస్యకు త్వరితగతిన పరిష్కారం కల్పించేందుకు జిల్లా పరిపాలన కట్టుబడి ఉందని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, ఏ డి ఏ లాల్ చంద్, వ్యవసాయ శాఖ అధికారి అన్నపూర్ణ మరియు సంబంధిత శాఖల అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అగర్వాల్ సమాజ్ దీపావళి మిలన్

**వేడుకగా సాగిన అన్నకూట్ ప్రసాద్ వేడుక**





**మల్కాజ్ గిరి, అక్టోబర్ 30: :(వార్తా ప్రభ ప్రతినిధి)**అగర్వాల్ సమాజ్ తరపున దీపావళి మిలన్ అన్నకూట్ ప్రసాద్ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహారాజా అగ్రసేన్‌జీకి పూజ, హారతి, దీపం వెలిగించడంతో ప్రారంభమైంది. శాఖ అధ్యక్షుడు పవన్ నారేటా అందరికీ హృదయపూర్వక స్వాగతం పలికి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.ముఖ్య అతిథులుగాఅగర్వాల్ సమాజ్ తెలంగాణ అధ్యక్షులు అనిరుధ్ గుప్తా, గౌరవ కార్యదర్శి వికాస్ కేసరి, పూర్వ అధ్యక్షులు దుర్గా ప్రసాద్ నారేటాను శాలువాతో సన్మానించారు. పహాడీ హనుమాన్ మందిర్ ట్రస్టీ సుభాష్ గోయల్, అగర్వాల్ సమాజ్ తెలంగాణ పూర్వ అధ్యక్షులు దుర్గా ప్రసాద్ నారేటాను కూడా పదవీ అధికారులు సన్మానించారు.కార్యక్రమంలో రాష్ట్రంలోని కార్యనిర్వాహక సభ్యులు, ఉపాధ్యక్షుడు వాసుదేవ్ అగర్వాల్, సహ కార్యదర్శి దౌలత్ ప్రకాష్, కోశాధికారి ఉమేష్ అగర్వాల్, కేంద్ర కమిటీ సభ్యుడు మహేష్ నారేటా, సలహాదారులు ఖుషీ రామ్ అగర్వాల్, గజానంద్ అగర్వాల్, కార్యవర్గ సభ్యులు – వీరేందర్ అగర్వాల్, అనిల్ గోయెల్, భైరూలాల్, కైలాష్ చంద్, ఆశా దేవి సురేఖా, సందీప్ నరేటా, శాఖ సీనియర్ పౌరులు జగన్ ప్రసాద్ అగర్వాల్, గోవింద్ కోయల్ అగర్వాల్, మురారిలాల్ అగర్వాల్, రమణ్ సురేఖా, సురేష్ చంద్ అగర్వాల్, రాజేంద్ర కుమార్ అగర్వాల్, టేక్‌చంద్ అగర్వాల్, యుగల్ కిషోర్ అగర్వాల్, అమిత్ అగర్వాల్, సునీల్ అగర్వాల్ ,సమాజం గౌరవ కార్యదర్శి రవి అగర్వాల్ శాఖలోని మహిళలు, యువకులు అందరూ కలిసి ఈ దీపావళి మిలన్ అన్నకూట్ ప్రసాద్ వేడుకలో పాల్గొని పండుగను చిరస్మరణీయంగా మార్చారు.

# వార్తా ప్రభ హైదరాబాద్

## జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయం

**కాంగ్రెస్ నాయకులు సాయిబాబా చౌదరి**



**కూకట్ పల్లి, అక్టోబర్30(వార్తాప్రభ):**జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో గెలవడం ఖాయం అని కాంగ్రెస్ నాయకులు సాయిబాబా చౌదరి పేర్కొన్నారు.99 వ వెంగళరావు నగర్ డివిజన్, జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ నాయకత్వంలో 114 డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయిబాబు చౌదరి మరియు వెంగళరావు నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కిలారి మనోహర్ మరియు ఈడుపుగంటి సుబ్బారావు, టీపీసీసీ జనరల్ సెక్రెటరీ హనుమంతరావు కాంగ్రెస్ నాయకులు మల్లేష్ యాదవ్,రత్నాకర్,సురేష్, తదితరులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం మధుర నగర్ కాలనీలో విస్తృత ప్రచారం చేయడం జరిగింది.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారం లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్



**జూబ్లీహిల్స్, అక్టోబర్ 30: :(వార్తా ప్రభ ప్రతినిధి)** వెంగళరావు నగర్ డివిజన్ లోని యాదగిరినగర్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ని అధిక మెజారిటీతో గెలిపించాలని తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఇంటింటి ప్రచారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మారమోని శ్రీశైలం యాదవ్ తోపాటు బూత్ ఇంచార్జి నాయకులు, స్థానిక నాయకులు మహేష్, మౌళి, సరిత , రజాక్ మరియు బూత్ కో ఆర్డినేటర్స్ శేఖర్ యాదవ్ , శ్రీనివాస్ మరియు పాపిరెడ్డి , ఆంజనేయులు గారు, హరికృష్ణ మరియు ఇతర ముఖ్య కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మన బ్రతుకులకు భరోసానిచ్చిన "కారు గుర్తు"కు ఓటువేయాలి....

**బిఆర్ఎస్ గెలుపుతో కాంగ్రెస్ పార్టీకి కనువిప్పు కావాలి : బోరబండ డివిజన్ ఇంచార్జ్, బిఆర్ఎస్ ఎమ్మెల్యే**



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 30, (వార్తాప్రభ) :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలను పురస్కరించుకొని గురువారం 103 – బోరబండ డివిజన్ బాబా సైలానీ నగర్ లో బోరబండ డివిజన్ ఇంచార్జ్, బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్, మాగంటి సునీత గోపీనాథ్ కు మద్దతుగా వారి కుమార్తెలు దీక్షిత, అక్షిత లతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... పేద ప్రజల బ్రతుకులకు భరోసానిచ్చిన పార్టీ బిఆర్ఎస్ అయితే, అబద్ధపు హామీలతో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేక ప్రజలకు మొండి "చెయ్యి" చూపిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. కాబట్టి నవంబర్ 11న జరిగే ఎన్నికల్లో మన బ్రతుకులకు భరోసా నిచ్చిన బిఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలుపుతూ 3వ నెంబర్ పై ఓటు వేసి మాగంటి సునీత గోపీనాథ్ ని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మైనింగ్, క్వారీ లీజు రెన్యువల్ కు అనుమతి తప్పనిసరి

**జగిత్యాల, అక్టోబర్ 30: :(వార్తా ప్రభ ప్రతినిధి)::**జగిత్యాల జిల్లాలో మైనింగ్, క్వారీ లీజు రెన్యువల్, నూతన క్వారీల మంజూరు కోసం రాష్ట్ర స్థాయి పర్యావరణ ప్రభావ అధ్యాయనం సంస్థ(సీయా) జారీ చేసిన పర్యావరణం అనుమతి తప్పనిసరి అని కలెక్టర్ బి. సత్యప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అనుమతికి అత్యంత ఆవశ్యకమైన జిల్లా సర్వే నివేదికను పర్యావరణం, అటవీ,వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ, సుప్రీం కోర్టు మార్గదర్శకాల ప్రకారం జిల్లా సర్వే నివేదికను రూపొందించినట్లు తెలిపారు.

# ఎడిటోరియల్

## ఈ క్రెడిట్స్ అన్నీ బాబుకే....మొంథా వింత పోకడ !

ఏపీ సీఎం చంద్రబాబు విషయంలో అందరూ చెప్పే మాట ఒక్కటే. సంక్షోభాల సమయంలో ఆయన ఎంత పర్ఫెక్ట్ గా వ్యవహరిస్తారో అందరూ గట్టిగానే చెబుతూంటారు. అంతే కాదు ఆయన తీసుకునే శ్రద్ధ, గంటల తరబడి టెలి కాన్ఫరెన్స్ పెట్టినా వీడియా మీటింగ్స్ పెట్టినా డైరెక్ట్ గా రివ్యూస్ పదుల సంఖ్యలో చేసినా బాబుకే చెల్లింది అని అంటారు. అంతే కాదు బాబు ఓపిక గురించి ఒకటికి పది సార్లు చెప్పుకుంటారు. ఆయన ఉదయం సచివాలయానికి వస్తే అర్ధ రాత్రి అయినా అక్కడే ఉంటారు. వరసబెట్టి భేటీలు వేస్తారు. ఆయన వయసుని సైతం పక్కన పెట్టేసి తాను అనుకున్న పని మీదనే ఫుల్ ఫోకస్ పెడతారు.ఏపీకి మొంథా తుఫాన్ సూపర్ సైక్లోన్ గా వచ్చి విరుచుకుని పడింది. ఏకంగా వారం రోజుల పని పెట్టింది. తుఫాన్ ముందూ తరువాత కూడా ఏపీని అల్లల్లాడించింది. ఇక గురువారం కాస్తా తీరిక దొరికాక తుఫాన్ గురించి బాబు మీడియాకు చాలానే చెప్పారు. ఈ మొంథా తుఫాన్ ఉంది చూశారు అని బాబు చెప్పిన అనేక విషయాలు ఆసక్తిగానే ఉన్నాయి. మొంతా తుఫాన్ దాగుడుమూతలు ఆడింది అని బాబు చెప్పుకొచ్చారు. కాకినాడతో తీరం దాటుందని అంతా చెప్పారని తాము కూడా అక్కడ ఫుల్ ఫోకస్ పెట్టామని అన్నారు. అయితే అంతర్వేది దగ్గర మొంథా తుఫాన్ తీరం దాటిందని అన్నారు. ఇక మొంతా తుఫాన్ దెబ్బకు తెలంగాణాలో ఎక్కువ వర్షాలు పడ్డాయని బాబు చెప్పారు. అంతే కాకుండా ఏపీలో అనుకున్న చోటకు బదులుగా వేరే చోట్ల భారీ వర్షాలు పడడం మొంథా తుఫాన్ వింత అని బాబు అంటున్నారు.తాను మొదటి నుంచి సైక్లోన్ మేనేజ్మెంట్ విషయంలో చాలానే చేస్తూ వచ్చాను అని బాబు చెప్పారు. 2014 అక్టోబర్ లో విశాఖకు హుదూద్ తుఫాన్ వచ్చిందని మొత్తానికి మొత్తం అతలాకుతలం అయిందని అయితే కేవలం వారం రోజులల్లోనే విశాఖను మళ్ళీ మామూలు స్థితికి తెచ్చామని బాబు గుర్తు చేసుకున్నారు. అక్కడ పరిస్థితిని పూర్తిగా చక్కదిద్దామని ఆయన పదకొండేళ్ళ నాటి హుదూద్ మిగిల్చిన చేదు అనుభవాలను నెమరువేసుకున్నారు. ఇక 2018 డిసెంబర్ లో తిత్లీ తుఫాన్ వచ్చి శ్రీకాకుళం జిల్లాను మొత్తం తీవ్రంగా నష్టపరచిందని ఆయన అన్నారు. అయిత ఆ సమయంలోనూ ఎలాంటి అధైర్యానికి గురి కాకుండా సమర్ధంగా పనిచేశామని బాబు చెప్పారు. ఇక 2024లో తాము అధికారంలోకి వచ్చిన వెంటనే బుడమేరు వరదలు వచ్చాయని అవి కూడా కనీ వినీ ఎరుగని విధంగా వస్తే వాటిని సైతం తాము గట్టిగానే ఎదుర్కొన్నామని ప్రజలకు న్యాయం చేసి నష్టం పెద్దగా లేకుండా చూడగలిగామని బాబు చెప్పారు.

# "మధుమేహం వ్యాధి నిరోధం ప్రతిఒక్కరి బాధ్యత"

## మధుమేహంపై కర పత్రం ఆవిష్కరణ సభలో డాక్టర్ ఎస్. ఎస్ .వి .రమణ

**గుంటూరు టౌన్ అక్టోబర్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** దేశంలో వేగంగా వ్యాప్తి చెందుతున్న మధుమేహం నిరోధంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంటెంట్ డాక్టర్ ఎస్. ఎస్. వి .రమణ పిలుపునిచ్చారు. గురువారం ఉదయం స్థానిక 2/1 బ్రాడీపేట లోని ఎస్ .హెచ్ .ఓ .సమావేశ మందిరంలో సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ హైపర్ టెన్షన్ అండ్ డయాబెటిక్ క్లబ్, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్తంగా నవంబర్ నెల–"మధుమేహం నిరోధక మాసం "సందర్భంగా ప్రచురించిన మధుమేహం– కారణాలు –లక్షణాలు –నిర్ధారణ పరీక్షలు –చికిత్స విధానాలు –నిరోధక మార్గాలు తదితర అంశాల పైన , నవంబర్ నెలలో ఎస్ .హెచ్. ఓ. లో నిర్వహించే స్పెషలిస్టుల ఉచిత వైద్య శిబిరాలు, శాస్త్రీయ అవగాహన సభల సమాచార కరపత్రాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమానికి సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు డాక్టర్ టి.సేవకుమార్ సారధ్యం వహించారు .ఈ సందర్భంగా డాక్టర్ ఎస్. ఎస్. వి .రమణ మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ వయస్సుతో నిమిత్తం లేకుండా మధుమేహంపై దృష్టి సారించాల్సిన అవసరం వచ్చిందన్నారు. ప్రపంచంలో భారతదేశం ,భారతదేశం లో మన రెండు తెలుగు రాష్ట్రాలు మధుమేహ బాధితుల రాజధానిగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు .మధుమేహం ఒక మల్టీ సిస్టమిక్ డిసీస్ అని, నిర్లక్ష్యం చేస్తే శరీరంలోని అన్ని అవయవాలపై ప్రభావం చూపుతుందన్నారు. మధుమేహం కాంప్లికేషన్లు చాలా ఆరోగ్య ,ఆర్థిక సమస్యలకు దారితీస్తాయన్నారు. మధుమేహం బారిన పడ్డాక ప్రతి ఒక్కరూ నెల నెలా రక్త పరీక్షలు– వైద్యులు సలహాలు– మందులు –మళ్ళీ రక్త పరీక్షలు–వైద్యుల సలహాలు ఇలా ఒక విష వలయంలో చిక్కుకుపోయి ఆరోగ్యపరంగా, ఆర్థికపరంగా, పని దినాలపరంగా ఎంతో నష్టపోతారని అన్నారు. అందువల్లనే అసలు మధుమేహం బారిన పడకుండా శాస్త్రీయ అవగాహనతో ఆహారం, వ్యాయామం వంటి కొద్దిపాటి ముందు జాగ్రత్తలు తీసుకొని మధుమేహం బారిన పడకుండా కాపాడుకోవాలన్నారు. ఆ లక్ష్యంతోనే సర్వీసెస్ ఆర్గనైజేషన్ ప్రతి సంవత్సరం మధుమేహ నిరోధక మాసం సందర్భంగా అనేక ప్రజా చైతన్య కార్యక్రమాలు, అతి తక్కువ ఖర్చుకి మధుమేహ సంబంధ అన్ని రకాల పరీక్షలు సామాన్య ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు. సమావేశంలో పాల్గొన్న ఎన్నారై వైద్యులు డాక్టర్ రాజా మాట్లాడుతూ అమెరికా వంటి దేశాలలో మధుమేహ



చికిత్సకు చాలా ఖర్చవుతుంది అన్నారు. అయితే మనదేశంలో అయ్యే ఖర్చు కంటే కూడా అతి తక్కువ ఖర్చుకే సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ ,వ్యాధి నిర్ధారణ పరీక్షలు ,మందులు అందించడం హర్షనీయమన్నారు.సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు, డాక్టర్ టీ .సేవకుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నవంబర్ నెలలో ఒకటవ తేదీ నుండి 30వ తేదీ వరకు అత్యంత తక్కువ ఖర్చుకే కంప్లీట్ హెల్త్ చెకప్– దయాబెటిక్ ప్రొఫైల్ పరీక్షలు అందిస్తున్నామన్నారు. ఈ ప్రొఫైల్లో విటమిన్ డి ,విటమిన్ బి12 ,ఐరన్ ,కిడ్నీ, లివర్, లిపిడ్ ,థైరాయిడ్ ,హెచ్ బి ఎ1సి వంటి ప్రధాన పరీక్షలతో పాటు మొత్తం 86 పరీక్షలు ఉంటాయన్నారు .పరీక్షలు చేయించుకున్న వారికి ఉచిత వైద్య సలహాలు ఇవ్వడం జరుగుతుందన్నారు .జిల్లాలో మధుమేహం నిరోధమే లక్ష్యంగా శాస్త్రీయ అవగాహన సదస్సులు , సమావేశాలు నిర్వహించదలచిన వారు 2/1 బ్రాడీపేట లోని ఎస్ హెచ్ ఓ కార్యాలయంలో సంప్రదించవచ్చునన్నారు. నేడు మధుమేహం ఒక పెద్ద ప్రజారోగ్య సమస్యగా పరిగణించిన నేపధ్యంలో ప్రతి ఒక్కరు మధుమేహం నిరోధక ఉద్యమంలో భాగస్వాములు కావాలని డాక్టర్ టి.సేవ కుమార్ కోరారు . కార్యక్రమంలో పాల్గొన్న మానవత స్వచ్ఛంద సేవా సంస్థ మెడికల్ క్యాంప్స్ చైర్మన్ టి .ధనుంజయ రెడ్డి మాట్లాడుతూ మధుమేహం నేడు ఒక ప్రజారోగ్య సమస్యగా పరిణమించింది అని ,ప్రజలందరూ ఈ అనారోగ్య సమస్యపై దృష్టి సారించాలన్నారు. మధుమేహం నిరోధమే లక్ష్యంగా ప్రజల్లో శాస్త్రీయ అవగాహన కలిగించాలని నవంబర్ నెల అంతా అనేక శాస్త్రీయ అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమంలోఎస్ .హెచ్ .ఓ. మేనేజర్ పి .నిర్మల రాణి,జి.వి. ఎస్ . ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు .

# కృష్ణానది పరివాహక ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలందరిని సురక్షితమైన ప్రదేశాలకు తరలించండి

### విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర





**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కృష్ణానది పరివాహక ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలందరిని సురక్షితమైన ప్రదేశాలకు తరలించాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. గురువారం ఉదయం తన పర్యటనలో భాగంగా కృష్ణవేణి ఘాట్, క్రోంబే రోడ్డు, హెచ్ బి కాలనీ, చిట్టినగర్ స్వరంగం, కే టీ రోడ్డు, నెహ్రూ రోడ్డు, లో బ్రిడ్జ్ ప్రాంతాలన్నీ పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ మొంథ తుఫాన్ వల్ల కురిసిన భారీ వర్షాల కారణంగా నదీ పరివాహక ప్రాంతంలోని ఉపనదులలో ఆకస్మిక వరదలు సంభవించే అవకాశం ఉన్నందున, దానివలన కృష్ణ నదీ ప్రవాహం మరింత వేగంగా పెరిగే అవకాశం ఉనందున, కృష్ణా నది పరివాహక ప్రాంతాలలో మరియు లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలందరూ సురక్షితమైన ప్రాంతాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. మొంథ తుఫాను ఈదురు గాలుల వల్ల రహదారులు, డ్రైన్లలో పైన పడిన వృక్ష కొమ్మలు, వృక్షాలు, ఆకులు తొలగించి రోడ్లు, డ్రైన్లు పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. తదుపరి హెచ్. బి. కాలనీలో ఉన్న అన్న క్యాంటీన్ ను పరిశీలించి, త్రాగునీటి సరఫరా, వాడుక నీటి సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణలో ఎటువంటి లోపం ఉండరాదని, తమ తమ అన్న క్యాంటీన్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలని, అన్న క్యాంటీన్లో వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసుకునే బాధ్యతను నోడల్ ఆఫీసర్లది అని అన్నారు. ఈ పర్యటనలో డిప్యూటీ సిటీ ప్లానర్ చంద్ర బోస్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

# వరద నీరు నివాస ప్రదేశాలలో రాకుండా పటిష్టమైన చర్యలు

### విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర





**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** వరద నీరు నివాస ప్రదేశాలలో రాకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. గురువారం ఉదయం కృష్ణానదిలో నాలుగు లక్షల క్యూసెక్కుల కంటే ఎక్కువగా నీరు విడుదల చేసినందున మరియు మొదటి హెచ్చరిక జారీ చేసినందున కృష్ణ నది పరివాహక ప్రాంతమైన రామలింగేశ్వర నగర్, సాయిరాం కట్ పీసెస్, బసవతారక నగర్ ప్రాంతాలన్నీ పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రామలింగేశ్వర నగర్ రిటైనింగ్ వాల్ వద్ద నివసిస్తున్న ప్రజల నివాస ప్రదేశాలలోకి వరద నీరు రాకుండా ఉండేందుకు సాయిరాం కట్ పీసెస్, పోలీస్ కాలనీ, భూపేష్ గుప్తా నగర్, రణధీర్ నగర్, మెట్ల బజార్ ప్రాంతాలలో మోటర్ల ద్వారా నీరు రాకుండా చర్యలు తీసుకుంటున్నామని చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. సర్కిల్ 1 పరిధిలో భవానిపురం చేపల రేవు వద్ద రెండు మోటార్లను ఏర్పాటు చేసి వరద నీరు నివాస స్థలానికి రాకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. విజయవాడ నగరపాలక సంస్థ వారు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నప్పటికీ లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు సురక్షితమైన ప్రదేశాలలో నగరపాలక సంస్థ వారు ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలలో వెళ్లాలని ప్రజలను కోరారు.ఈ పర్యటనలో అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్స్) డాక్టర్ డి చంద్రశేఖర్, జోనల్ కమిషనర్ కే షమ్మీ, చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్ రెడ్డి, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ కె అర్జునరావు, చీఫ్ సిటీ ప్లానర్ కే సంజయ్ రత్నకుమార్, సూపర్డెంట్ ఇంజనీర్ (ప్రాజెక్ట్స్) పి సత్యకుమారి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి సామ్రాజ్యం, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాలకృష్ణ నాయక్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ మోహన్ బాబు, ఈస్ట్ యం ఆర్ ఒ ఆర్. రోహిణి దేవి, సిబ్బంది పాల్గొన్నారు.

# పి ఎస్ ఆర్ ఇంజనీరింగ్ కళాశాల్లోవిజిలెన్స్ అవగాహన వారోత్సవాలు



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో ని పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ(అటానమస్)లో గురువారం ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం అధ్వర్యంలో విజిలెన్స్అవగాహన వారోత్సవాలలో భాగంగ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ పైఅవగాహన సదస్సును కళాశాల విధ్యార్థులకు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిలుగ డి.యస్. పి ఎం వెంకటేశ్వర్లు, డి. యస్.పి యూ.బంగారు రాజు , సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎండి ఉమర్ మరియు అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ ఓ కిరణ్ కుమార్ హాజరయ్యిరు. ఈ సందర్భంగా డి.యస్.పి ఎం వెంకటేశ్వర్లు మాట్లాడుతు ప్రభుత్వ వ్యవస్థలో పారదర్శకత, న్యాయం,మరియు బాధ్యతను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తుంది. అవినీతి, అక్రమాలు, మరియు ప్రజా నిధులదుర్వినియోగాన్ని గుర్తించి వాటిని అరికట్టడం ఈ విభాగం యొక్క ప్రధాన లక్ష్యం. అధికారుల పనితీరునుపర్యవేక్షించడం, చట్ట ఉల్లంఘనలకు సంబంధించిన విచారణలు జరపడం, మరియు ప్రజా ప్రయోజనాలనురక్షించడం ద్వారా ఈ విభాగం సమాజంలో న్యాయం స్థాపనకు తోడ్పడుతుందన్నారు. విజిలెన్స్ %డ% ఎన్ఫోర్స్మెంట్విభాగం ప్రజలలో అవగాహన పెంచి, నైతిక విలువలు మరియు సమర్థమైన పాలనను ప్రోత్సహిస్తుందనితెలియజేశారు.డి.యస్.పి యూ. బంగారు రాజు మాట్లాడుతు సమగ్రత, అవినీతి నిర్మూలన, లంచం ఇవ్వచూపడం,తీసుకోవడం నేరం వంటి అంశాలపై అవగాహన కల్పించారు.సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎండి ఉమర్ మాట్లాడుతు "సామాజిక విజిలెన్స్ అంటే మన చుట్టూ జరిగేఅవినీతి, అన్యాయం, మోసపూరిత చర్యలను గమనించి, సరైన అధికారులకు తెలియజేయడం మన పౌరధర్మం" అన్నారు. అదేవిధంగా విద్యార్థులు మరియు ప్రజలు అవినీతి రహిత సమాజ నిర్మాణం, న్యాయపరమైనచైతన్యం, సమాజ సేవ, మరియు పబ్లిక్ ట్రాన్స్పరెన్సీ పట్ల అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. శరవణ కుమార్ అధ్యక్షత వహించారు. ఈకార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ యం. విక్టర్ జాన్సన్ మరియు వివిధ విభాగాల అధిపతులు విద్యార్థులుపాల్గొన్నారు.

# మత్స్యకారులకు నిత్యావసర సరుకుల పంపిణీ



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తుఫాన్ కు ముందస్తు జాగర్త చర్యలు లొ భాగముగా గా ప్రభుత్వము మత్స్యకారుల నది లొ వేటను నిషేధించారు. ఐతే వారి జీవనోపాధి కి తాత్కాలిక విరామం ఇచ్చారు. అందు వల్ల నిషిద్ధ కాలంలో ఉపాధి లేక వారి కుటుంబాలు కు కావసలసిన నిత్య అవసరసరుకులు ఇబ్బంది పడకుండా గురువారం సాయంత్రం ప్రభుత్వం తరపున జిల్లా మత్స్య కారుల డెవలప్మెంట్ శాఖ అధికారిణి శ్రీమతి చక్రాణి సమక్షములో వెస్ట్ తాహసీల్దార్ ఇంతియాజ్ పాషా మత్స్య కారులకు సరుకులను పంపిణి చేశారు..ఈ సందర్భముగా మత్స్య కారులు ప్రభుత్వము తమ పాలిట తీసుకున్న ఉపశమన చర్యలకు లబ్ధిదారులు సంతోషం వెళ్ల బుచ్చారు.

# వైయస్సార్సీపి బలోపేతానికి కృషి



**తోట్లవల్లూరు, అక్టోబర్ 30 (వార్తా ప్రభ):**వైయస్ఆర్సీపీ బలోపేతానికి తనవంతు కృషి చేయనున్నట్లు ఆ పార్టీ యువజన విభాగం నాయకుడు మోర్ల పూర్ణ ప్రసాద్ తెలియజేశారు. వైఎస్ఆర్సిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని తాడేపల్లిలోని ఆయన నివాసంలో బుధవారం పూర్ణ ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసారు. మాజీ సీఎం జగనన్నను కలవటం సంతోషంగా ఉందని, ఆయన అడుగుజాడల్లో నడుస్తూ, పార్టీ అభ్యున్నతికి తనవంతు పాటుపడతానని పూర్ణ ప్రసాద్ తెలిపారు.

# నాన్న గారి హితవు



చేయి చేయి పట్టుకుని
చెలిమి బలిమి పంచుకుని
ప్రగతి బాట నడవాలి
సమైక్యతే రావాలి
మనసు మనసు కలుపుకుని
వైరాలను తెంచుకుని
ముందడుగు వేయాలి
జీవితాన ఎదగాలి
బంధాలను నిలుపుకుని
వాటి విలువ తెలుసుకుని
ప్రేమతోడ మసలాలి
హృదయాలను గెలవాలి
విజ్ఞానం పొందుకుని
సంస్కారం నేర్చుకుని
హుందాగా బ్రతకాలి
దీపంలా వెలగాలి

–గద్వాల సోమన్న,
ఎమ్మిగనూరు,సెల్:99664145

# రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ గా హసీమ్ బేగ్ పదవీ బాధ్యతలు స్వీకరణ



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ:రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ గా హసీమ్ బేగ్ పదవీ బాధ్యతలు స్వీకరించారు.గత నెల సెప్టెంబరు 3 తేదీన ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ విడుదల చేసిన గవర్నమెంట్ జీవోలో రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, మాజీ పార్లమెంట్ సభ్యులు ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలసౌరి ఆశీస్సులతో హసీమ్ బేగ్ ని ఈ పదవి వరించిన విషయం తెల్సిందే. ఆనాడు హట్టహాసముగా రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ హసీమ్ బేగ్ ని ప్రకటించగా ..ఆ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ చైర్మన్ మౌలానా ముస్తాక్ సాహెబ్ వీసీ, ఎండీ యాకూబ్ బాషా మరియు డిప్యూటీ సెక్రటరీ ఏపీ సచివాలయం సుధాకర్,స్టేట్ మైనారిటీ అధికారులు, బోర్డు సభ్యులు అప్పుడు పాల్గొన్నారు. నేడు బోర్డు156వ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో బేగ్ పూర్తిస్థాయిలో తన పదవీ బాధ్యతలు స్వీకరించారు.

# మొంథా తుపాను నేపథ్యంలో మున్నేరు నదీ ఎగువ పరివాహక ప్రాంతాలను స్వయంగా పరిశీలిస్తున్న ఎన్.టి.ఆర్.జిల్లా అధికార యంత్రాంగం







**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మొంథా తుపాను నేపథ్యంలో ప్రజల భద్రతకు భరోసా కల్పిస్తూ, ఎక్కడా ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరక్కుండా గ్రామస్థాయి నుంచి జిల్లాస్థాయి వరకు పూర్తి అప్రమత్తంగా ఉండేందుకు అన్నీ శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ నగర పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు మరియు జిల్లా కలెక్టర్ లక్ష్మి శా స్వీయ పర్యవేక్షణలో పటిష్టమైన బంధోబస్త్ ఏర్పాటు చేశారు. ఈ నేపధ్యంలో బుధవారం అర్ధరాత్రి నుండి నగర పోలీస్ కమీషనర్, జిల్లా కలెక్టర్ మరియు స్థానిక ఎం.ఎల్.ఏ. శ్రీమతి టి.సౌమ్య ఇతర అధికారులతో కలిసి నందిగామ నియోజకవర్గం లోని మున్నేరు మరియు ఐతవరం హై పరిసర ప్రాంతాలలో మరియు జగ్గయ్య పేట నియోజిక వర్గం లోని వరద ముంపుకు గురి అయ్యే ప్రదేశాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేసిన సంగతి విధితమే.....ఈ నేపథ్యంలో గురువారం కూడా నగర పోలీస్ కమీషనర్ , జిల్లా కలెక్టర్ మరియు స్థానిక ఎం.ఎల్.ఏ. శ్రీమతి టి.సౌమ్య నేట్టం రఘురాం ఇతర అధికారులతో కలిసి కీసర బ్రిడ్జ వద్ద మున్నేరు వాగు ప్రవాహాన్ని స్వయంగా పరిశీలించి, డ్రోన్ కెమెరాల ద్వారా వరద ప్రవాహాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం పెనుగ్రంచి ప్రోలు లోని నదీ పరీవాహక ప్రాంతాలను, పోలంపల్లి లింగాల వాగులను పరిశీలించారు. అదికారులకు పలు సూచనలు చేసినారు. ఈ క్రమంలో ముంపు ప్రాంతాలలోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేవిధంగా చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నగర పోలీసు కమిషనర్ మాట్లాడుతూ..... తెలంగాణా ఖమ్మం, వరంగల్ జిల్లాలో విపరీతంగా వర్షాలు కురిసాయి. ముందు జాగ్రత్త చర్యలలో బాగంగా స్థానిక ఏం.ఎల్.ఏ., జిల్లా కలెక్టర్ తో కలిసి నిన్న రాత్రి చాలా గ్రామాలలోని ప్రజలను అప్రమత్తం చేయడం జరిగింది. పోలీసు సిబ్బందిని అప్రమత్తం చేస్తూ ఎస్.డి.ఆర్.ఎఫ్.మరియు ఎన్.డి.ఆర్.ఎఫ్ సిబ్బందిని తీసుకురావడం జరిగింది. ఇటువంటి విపత్తు వచ్చిన సమయంలో ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుంది. ఈ క్రమంలో గురువారం కూడా కట్టలేరు పరిసర గ్రామాలలో పర్యటించి ప్రజలను అప్రమత్తం చేయడం జరుగుతుంది. అన్నీ శాఖలను సమన్వయం చేసుకుంటూ అన్నీ చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని తెలియజేశారు.

# ఎమ్మెల్యే సుజనా చౌదరి సహకారంతో ఎల్ ఓ సి అందజేత

**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎమ్మెల్యే సుజనా చౌదరి సహకారం తో మంజూరైన( లెటర్ అఫ్ క్రెడిట్) ఎల్ ఓసీ ను కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ మరియు కూటమి నేతలతో కలిసి ఎన్టీఆర్ జిల్లా మీడియా కోఆర్డినేటర్ యేదుపాటి రామయ్య ఎన్డీఏ కార్యాలయంలో అందజేశారు. 50 వ డివిజన్ , గొల్లపాలెం గట్టు ప్రాంతానికి చెందిన బంకా రవి ( 47) హృద్రోగం ,మూత్రపిండాల సమస్యతో బాధపడుతు ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.తనకి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులు తెలపడంతో ఎన్టీఆర్ జిల్లా మీడియా కోఆర్డినేటర్ యేదుపాటి రామయ్య ఎన్డీఏ కార్యాలయంలో వైద్యం సాయం కొరకు దరఖాస్తు చేశారు. మంజూరైన రూ 5 లక్షలఎల్ ఓసీ ను బాధితుడి కుటుంబ సభ్యులకు అందజేశారు త్వరితగతిన ఎల్ ఓసీ ను మంజూరు చేసిన ఎమ్మెల్యే సుజనా చౌదరి కు బాధితుడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు బెవర శ్రీనివాస్, సోము వెంకటేశ్వర్లు, పసుపులేటి రాంప్రసాద్, దళవాయి భార్గవ్ రామ్, సుజనా మిత్రా కోఆర్డినేటర్లు సప్పా శ్రీనివాస్, కొల్లి దుర్గారావు, యలమంచిలి ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు.





తిరుపతి శ్రీ కన్వెన్షన్ హాల్ నందు మోహన్ అన్న కుమారుని వివాహ రిసెప్షన్ లో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ యాదవ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ జి నరసింహ యాదవ్. **వార్తా ప్రభ, తిరుపతి**

# యుద్ధప్రాతిపదికన విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనులు - సీఎండీ ముషారఫ్ ఫరూఖీ

**దక్షిణ డిస్కం పరిధిలో మొంథా తుఫాను ప్రభావంతో దెబ్బతిన్న స్తంభాలు - 456, ట్రాన్స్ ఫార్మర్లు - 29**

**క్షేత్ర స్థాయిలో సీఎండీ, డైరెక్టర్లు ఇతర ఉన్నతాధికారులు.**



**నల్లగొండ/ హైదరాబాద్, అక్టోబర్ 30: :(వార్తా ప్రభ ప్రతినిధి)**మొంథా తుఫాను ఉధృతి ప్రభావంతో ముఖ్యంగా నల్గొండ, సూర్యాపేట, నాగర్ కర్నూల్ జిల్లాల్లో దెబ్బతిన్న విద్యుత్ వ్యవస్థను సరి చేసి ఈ రాత్రి లోగా అన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరా పునరుద్ధరించాలని దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణి సంస్థ చైర్మన్ %ఆ% మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ ఫరూఖీ ఆయా జిల్లాల విద్యుత్ అధికారులను ఆదేశించారు. గురువారం నల్గొండ జిల్లాలో పర్యటించిన సీఎండీ డిండి ప్రాంతంలో జరుగుతున్న పునరుద్ధరణ పనులను పర్యవేక్షించారు. భారీ వరద ఉధృతి వలన విద్యుత్ వ్యవస్థకు భారీ నష్టం వాటిల్లిందని, ఒక్క నల్గొండ జిల్లాలోనే 197 %హు% పోల్స్, 82 11 కేవీ పోల్స్ మరియు 23 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ ఫార్మర్లు వరదలో కొట్టుకుపోయాయన్నారు. అలాగే ఇతర జిల్లాలైన నాగర్ కర్నూల్ లో 105 పోల్స్, సూర్యాపేట లో 42 పోల్స్ దెబ్బతిన్నాయన్నారు. దీనికి తోడు, కంబాలపల్లి, అక్కారం, తెల్దారుపల్లి, చెరుకుపల్లి 33 / 11 కేవీ సబ్ స్టేషన్లకు సంబందించిన 33 కేవీ ఫీడర్లు దెబ్బతినడంతో సరఫరా లో అంతరాయం కలిగింది. అయితే అప్రమత్తంగా వున్న సిబ్బంది యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ పనులు గావించి తెల్దారుపల్లి, చెరుకుపల్లి సబ్ స్టేషన్లలో సరఫరా పునరుద్ధరించారు. కంబాలపల్లి, అక్కారం లకు చెందిన 33 కేవీ టవర్లు పూర్తిగా నేలమట్టం అవడంతో సరఫరా పునరుద్ధణ లో జాప్యం జరుగుతున్నది. వీటిని కూడా ఈ రాత్రిలోగా ప్రత్యామ్న్యాయ మార్గాల ద్వారా సరఫరా పునరుద్ధరిస్తామని సీఎండీ తెలిపారు. సంస్థ డైరెక్టర్లు కూడా వివిధ జిల్లాలో పర్యటిస్తూ పునరుద్ధరణ పనులు గావిస్తున్నారని, యావత్ సిబ్బంది పునరుద్ధరణ పనులల్లో నిమగ్నమయి వున్నారని ఈ రాత్రి లోగా అన్ని ఫీడర్లలో సరఫరా పునరుద్ధరణ గావిస్తామని సీఎండీ భరోసా వ్యక్తం చేసారు. ఈ కార్య క్రమంలో సీఎండీ తో పాటు, రూరల్ జోన్ చీఫ్ ఇంజినీర్ బాల స్వామి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అతివృష్టితో రైతాంగం తీవ్రంగా నష్టపోయింది

**పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ఆవేదన**



**హైదరాబాద్, అక్టోబర్ 30: :(వార్తా ప్రభ ప్రతినిధి)** అతివృష్టితో రైతాంగం తీవ్రంగా నష్టపోయిందని మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. మొంథా తుఫాన్ వల్ల ఆంధ్రప్రదేశ్ రైతులే కాదు తెలంగాణ రైతులు కూడా తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. ఆరుగాలం శ్రమించి పండించిన పంట చేతికి అందే సమయంలో తుఫాన్ రావడం వల్ల రైతుల్లో తీవ్ర విషాదాన్ని నింపింది అన్నారు. దీపావళి పండుగకు ఇంటికి రావాల్సిన పంట కళ్ళల్లో వర్షానికి తడిసి మొలకలు వచ్చాయన్నారు. పండించిన పంట తడిసి ముద్దయి రైతాంగం కన్నీరు పెట్టుకుంటుంటే తెలంగాణ ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. ఖమ్మం మహబూబ్నగర్ ఉమ్మడి జిల్లాల్లో లక్షల ఎకరాల్లో పంట నష్టం వాటిలిందని పలుచోట్ల ప్రాణ నష్టం కూడా జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటు వరంగల్ నగరం సగభాగం మోకాళ్ళలోకి నీళ్లలో మునిగిందని రాష్ట్రవ్యాప్తంగా అటు రైతాంగం ఇటు ప్రజలు తీవ్ర విషాదంలో ఉన్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులకు ప్రజలకు భరోసా కల్పించేలా ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు.? మరోవైపు రాష్ట్రంలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఫీస్ రియంబర్స్మెంట్ లేక విద్యార్థులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం రెండు ప్రభుత్వాలు అన్యాయమే చేశాయని మండిపడ్డారు. ఫీజు రియంబర్స్మెంట్ లేక పేద విద్యార్థులు చదువుకు దూరమైతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం భూముల అమ్ముకొని వేల కోట్లు వెనకేసుకుని కాంట్రాక్టర్లకు ఇస్తుందే తప్ప విద్యార్థుల ఫీజు బకాయిలు చెల్లించడం లేదని విమర్శించారు.

# ఈ ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి...

***కాంగ్రెస్ పార్టీని ఆదరించండి... లిలిభారీ మెజార్టీతో గెలిపించండి***

***జూబ్లీహిల్స్ ఓటర్లకు మంత్రి శ్రీధర్ బాబు విజ్ఞప్తి***



**జూబ్లీహిల్స్, అక్టోబర్ 30: :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్రంలోని అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్న ఈ ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. గురువారం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యేలు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, సీహెచ్ విజయ రమణ రావు,ఇతర ముఖ్య నాయకులతో కలిసి ఎల్లారెడ్డిగూడ ప్రాంతంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. గడిచిన రెండేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు, "రైజింగ్ తెలంగాణ" కోసం భవిష్యత్తు ప్రణాళికలను ప్రజలకు వివరించారు. ప్రతిపక్షాలు పనిగట్టుకొని కావాలని చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మొద్దని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలే అజెండాగా పని చేస్తున్న ఈ ప్రజా ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి స్థానికంగా పాల్గొననున్న "కార్నర్ మీటింగ్" ఏర్పాట్లపై స్థానిక నాయకులతో కలిసి సమీక్షించారు. పార్టీ గెలుపు కోసం అనుసరించాల్సిన వ్యూహాలు, ప్రతి వ్యూహాలపై కేడర్ కు దిశా నిర్దేశం చేశారు.

# ఢిల్లీలో భారత్ ఇంటర్నేషనల్ రైస్ కాన్ఫరెన్స్

**ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన తెలంగాణ స్టాల్..**







**న్యూ ఢిల్లీ/హైదరాబాద్, అక్టోబర్ 30: :(వార్తా ప్రభ ప్రతినిధి)**గురువారం నాడు న్యూఢిల్లీలోని భారత్ మండపం హాల్ నెం.14లో నిర్వహించిన భారత్ ఇంటర్నేషనల్ రైస్ కాన్ఫరెన్స్లో .. తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ స్టాల్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంతో కలిసి ఒక స్టాల్‌ను ఏర్పాటు చేసింది. తెలంగాణ బియ్యం ఎగుమతి సామర్థ్యాన్ని ప్రపంచానికి పరిచయం చేసే ఉద్దేశంతో ఈ కాన్ఫరెన్స్ లో పాల్గొనట్టు తెలంగాణ రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల శాఖ కమిషనర్, స్టీఫెన్ రవీంద్ర వివరించారు. ఈ సమావేశానికి వచ్చిన వివిధ దేశాల ప్రతినిధుల దృష్టిని తెలంగాణ స్టాల్ ఆకర్షించింది. కువైట్, ఆఫ్రికా దేశాల ప్రతినిధి.. ఎన్‌సీఈఎల్ ఎండీ ఉనుపోమ్ కౌసిక్, ఇండియన్ రైస్ ఎక్స్‌పోర్టర్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు ప్రేమ్ గార్గ్, దేశవ్యాప్తంగా ఉన్న అనేక మంది ప్రముఖ బియ్యం ఎగుమతిదారులు తెలంగాణ స్టాల్‌ను సందర్శించారు. ఎంటీయూ 1010, ఆర్ఎన్ఆర్ 15048, బీపీటీ 5204, కేఎన్ఎం 1638, కేఎన్ఎం 118 – జై శ్రీరామ్, హెచ్ఎంటీ సోనా, చిట్టిముత్యాలు వంటి ప్రీమియం రకాల బియ్యాన్ని తెలంగాణ స్టాల్‌లో ప్రదర్శించారు. ఈ సందర్భంగా స్టీఫెన్ రవీంద్ర మాట్లాడుతూ.. 'తెలంగాణలో పండించే బియ్యాన్ని ఇప్పటికే పిలిప్పీన్స్‌కు ఎగుమతి చేస్తున్నాం. అలాగే మిడిల్ ఈస్ట్, ఆఫ్రికా దేశాలకు ఎగుమతి చేసేలా ప్రయత్నాలు చేస్తున్నాం. బియ్యం ఎగుమతి పెరిగితే.. తెలంగాణ రైతులకు చాలా మేలు జరుగుతుంది' అని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల శాఖ కమిషనర్, ఎక్స్–అఫీషియో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎం. స్టీఫెన్ రవీంద్ర, సెక్రెటరీ కోఆర్డినేషన్ డాక్టర్ గౌరవ్ ఉప్పల్, తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ అదనపు డైరెక్టర్ రోహిత్ సింగ్ ,ఇతర పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు .

# కర్నూలు బస్సు ప్రమాదంలో గాయపడిన సూర్య ను పరామర్శించిన కార్పొరేటర్



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 30 (వార్తాప్రభ):** హైదరాబాద్ నుంచి బెంగుళూరు వెళ్తున్న వోల్వో బస్ కర్నూల్ వద్ద దగ్ధం అయినా ప్రమాదంలో గాయపడిన మియాపూర్ డివిజన్ పరిధిలోని ప్రజా షెల్టర్ అపార్ట్మెంట్స్ లో నివాసితులైన సూర్యను స్థానిక నాయకులు అపార్ట్మెంట్స్ అసోసియేషన్ సభ్యులతో కలసి మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పరామర్శించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ బస్ ప్రమాదంలో గాయపడిన సూర్యను పరామర్శించడం జరిగినదని,ప్రమాద సమయంలో సూర్య తనకు గాయాలు అయినా తోటి వారిని కాపాడినందుకు సూర్యను అభినందించారు,వారిని రక్షించే సమయంలో తన రెండు కళ్ళకు గాయాలు కావడం జరిగినది అని, సరైన వైద్యం తీసుకోవాలని సూచించారు,ప్రభుత్వం తరుపున సూర్యకు కావలసిన సహాయ సహకారాలు అందిస్తామని కార్పొరేటర్ శ్రీకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ప్రతాప్ రెడ్డి, దామోదర్ రెడ్డి,నరేందర్ రెడ్డి, కాసర్ల శ్రీనివాస్,గోపాల కృష్ణ, శివారెడ్డి,శంకర్,శివయ్య,శివ ముదిరాజ్,రాయుడు,జయమ్మ తదితరులు ఉన్నారు

# ఎమ్మెల్యేకి చెత్తశుద్ధి ఉంటే ఏనాడో కేజీవై రహదారి అభివృద్ధి జరిగేది

**ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ గురించి అనుకూల ఛానల్ లో 3 స్టోరీ బోర్డులు వేశారు**

**ప్రతి పనిలో 25 శాతం ముడుపులు ముట్ట చెప్పాల్సిందేనట**

**-ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ పై విమర్శ అస్త్రాలను సంధించిన జోగి రమేష్**



**జి.కొండూరు, అక్టోబర్ 30: :(వార్తా ప్రభ ప్రతినిధి)**నియోజకవర్గ ఎమ్మెల్యే కి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా ఏనాడో కేజీవై రహదారి అభివృద్ధి పనులు పూర్తచేసేవారని మాజీమంత్రి, వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ మైలవరం నియోజక వర్గం ఇంచార్జి జోగి రమేష్ అన్నారు. గురువారం సాయంత్రం జోగి రమేష్ ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి జి.కొండూరు గ్రామ శివారు గేల్ ఇండియా లిమిటెడ్ కంపెనీ సమీపంలో కేజీవై(కందులపాడు–గంగినేనిపాలెం–ఎర్రుపాలెం)రహదారిపై ఏర్పడ్డా పెద్ద పెద్ద గుంటలను చూపిస్తూ ఇదేమి రాజ్యం దోపిడి రాజ్యం దాచుకునే రాజ్యం అంటూ నినాదాలు చేస్తూ గడ్డమణు గ్రామం వరకు పాదయాత్ర చేశారు. ముందుగా ఆయన రహదారి అభివృద్ధి పనులకు సంబంధించి ఏర్పాటు చేసిన శిలా ఫలకాల వద్ద నిలబడి విలేకర్లతో మాట్లాడారు. గత పదేళ్లుగా అధ్వానంగా ఉన్న కేజీవై రహదారి వల్ల 7, 8 గ్రామాలలో కొన్ని వేల మంది ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఈ రహదారి లో చాలామంది ప్రమాదాలకు గురైన సందర్భా లు ఉన్నాయని వెల్లడించారు. మైలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ ఎంత ఘోరమైన స్థితిలో ఉన్నారంటే అది వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గా మేము చెప్పడం కాదు తెలుగుదేశం పార్టీకి,సీఎం చంద్రబాబు కి అతి సన్నిహితంగా ఉన్న టివి5 ఛానల్ వారు మూడు స్టోరీ బోర్డులు వేశారని తెలిపారు. అవి బామ్మర్ధా మజాకా, మిస్టర్ 25 పర్సెంట్ అంటూ స్టోరీ లు వేశారన్నారు. ఎమ్మెల్యే వల్ల ఈ నియోజకవర్గ ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ప్రతి పనిలో ముడుపులు ఇవ్వాల్సిందేనని జోగి రమేష్ ఆరోపించారు. బూడిద,ఇసుక,మట్టి నాకేస్తున్నారని అలాగే బ్రాంది షాపులలో బార్లలో బెల్టు షాపులలో వాటాలు ఉన్నాయని జోగి ఆరోపించారు. 2029 లో జరిగే ఎన్నికల్లో వసంత కృష్ణ ప్రసాద్ పోటీకి నిలబడితే ఆయనకు వ్యతిరేకంగా అదే పార్టీకి చెందిన ఐదారుగురు నిలబడేందుకు సిద్ధంగా ఉన్నారని, ఎద్దేవా చేశారు. ప్రతిపక్ష పార్టీగా కేజీవై రహదారి దుస్థితి గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లిన తర్వాత కూడా ఆర్ అండ్ బి అధికారులు స్పందించకపోతే ఆర్ అండ్ బి కార్యాలయాన్ని ముట్టడిస్తామని జోగి రమేష్ హెచ్చరించారు.



**పత్తి రైతులకు నష్టపరిహారం కింద ప్రభుత్వం రూ.20 వేలు ఇవ్వాలి:జోగి రమేష్** జగనన్న పాలనలో తుఫానులు వస్తే రైతులకు జగన్ అండగా ఉన్నారని, పత్తి రైతులకు ఎకరాకు రూ.20 వేలు చొప్పున క్రాఫ్ ఇన్సూరెన్స్ ఇచ్చారని జోగి రమేష్ పేర్కొన్నారు. మొంథా తుఫాను వల్ల మైలవరం నియోజక వర్గంలో పత్తి రైతులు పంట నష్టపోయి ఇబ్బందు లు పడుతున్నారని, ప్రభుత్వం తక్షణమే స్పందించి పత్తి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ వేములకొండ లక్ష్మీ తిరుపతమ్మ, జడ్పిటిసి మందా జక్రధరరావు, వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు జడ రాంబాబు, నియోజకవర్గం లోని వివిధ గ్రామాల నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,పార్టీ మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరులో తుఫాన్ బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ

**- బాధిత కుటుంబాలకు భరోసా ఇచ్చిన రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ**

**- విపత్తుల సమయంలో బాధితులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందన్న నెల్లూరు ఆర్డిఓ అనూష, తహసిల్దార్ షఫీ మాలిక్**



**నెల్లూరు, అక్టోబర్ 30: :(వార్తా ప్రభ ప్రతినిధి)**మొంథా తుఫాన్ ప్రభావంతో గడిచిన కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురిసాయి. ఈ నేపథ్యంలో తుఫాన్ ప్రభావంతో ఇబ్బందులు పడ్డ కుటుంబాలను ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం సహాయక చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో రాష్ట్ర పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు శ్రీ డాక్టర్ పొంగూరు నారాయణ గారి ఆదేశాల మేరకు నెల్లూరులోని బాలాజీ నగర్ 68వ రేషన్ షాప్ లో తుఫాన్ బాధిత కుటుంబాలకు నెల్లూరు ఆర్డిఓ అనూష, తహసిల్దార్ షఫీ మాలిక్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు.

# చెత్త సమస్యకు సత్వర పరిష్కారం

**(డా:సి.హెచ్.ప్రతాప్)**

పట్టణాలు అభివృద్ధి చెందుతున్నంతగా చెత్త సమస్య కూడా గమనించలేనంతగా పెరిగిపోతోంది. రోడ్లు, ఫ్లైఓవర్లు, ఐటీ టవర్లు నగరానికి అందాన్ని తీసుకురావచ్చు కానీ, వీధి మూలలో పేరుకుపోయిన చెత్త ఒక్కటే ఆ నగరానికి కలిగిన సంపూర్ణ అభివృద్ధి బట్టబయలవుతుంది. స్వచ్ఛత అనేది ఒక నగర జీవన ప్రమాణానికి ప్రతిబింబం, ప్రజల మనస్తత్వానికి అద్దం. బెంగళూరులో అధికారులు ఈ సమస్యను పట్టుకుని కూర్చున్నారు. ఎన్ని అవగాహన కార్యక్రమాలు చేసినా, ఎన్ని నోటీసులు ఇచ్చినా, ఎన్ని పోస్టర్లు పెట్టినా, చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయడం ఆగడంతో లేదు. నెలలు గడిచినా మార్పు కనిపించకపోతే, గ్రేటర్ బెంగళూరు అథారిటీ మరియు బెంగళూరు సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ కొత్త పద్ధతిని అమలు చేశారు. బయట చెత్త వేస్తూ పట్టుబడితే ఇక జరిమానా మాత్రమే కాదు, అదే చెత్తను ట్రక్కుల కొద్దీ వారి ఇంటి ఎదుటే వదిలేస్తారు. దీనితో పాటు రూ.2000 నుండి రూ.10,000 వరకు భారీ జరిమానా కూడా విధిస్తారు. ఇది కేవలం చట్టం అమలు కాదు ు బాధ్యతకు అద్దం చూపించడం. ఈ కార్యక్రమం ఇలా పనిచేస్తోంది. నగరంలో ప్రత్యేకంగా నియమించిన మార్షల్స్ బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తున్న వీడియోలను రికార్డ్ చేస్తారు. అప్పటి తర్వాత వారు నివసించే ఇల్లు గుర్తిస్తారు. తర్వాత చెత్తబండి అదే చెత్తను తీసుకుని వారి గుమ్మం ఎదుటే ఖాళీ చేస్తుంది. ఈ దృశ్యం వారికి మాత్రమే కాదు, పరిసర ప్రాంతాలకు, కాలనీలకు కూడా ఒక గట్టి సందేశమవుతుంది. అదే చర్య మళ్లీ మళ్లీ జరిగితే వారి వీడియోలు సామాజిక మాధ్యమాల్లో ఉంచబడతాయి. ఎందుకంటే, మాటలకన్నా మనిషిని కదిలించేది సమాజపు చూపే. ఈ చర్యపై వివాదం సహజం. కొందరికి ఇది కఠినంగా ఉంటుంది. కానీ, ప్రజా శుభ్రతకు సంబంధించిన విషయాల్లో కఠినత కొన్నిసార్లు తప్పనిసరి. మనకు సౌలభ్యం మాత్రమే కావాలి కానీ మన చర్యల వల్ల నగరానికి కలిగే ప్రభావాన్ని ఆలోచించం. చెత్త బయట పడేయడం కేవలం అలవాటు కాదు, అది సమాజంపై నిర్లక్ష్యం. నిన్ను తప్పించి అన్నీ ప్రభుత్వ బాధ్యత అనుకునే స్వభావం. తెలుగు రాష్ట్రాల్లో కూడా చెత్త సమస్య అదే వేగంతో పెరగుతోంది. ప్రతి కాలనీలో రోడ్డు అంచున చెత్త దిబ్బ ఒక దినచర్యగా మారిపోయింది. చిన్న వర్షం పడితే దుర్వాసన, మూసుకుపోయిన కాలువలు, ముంపుల సమస్య. దోమలు పెరిగి డెంగీ, మలేరియా వ్యాప్తి. వీధి కుక్కలు పెరిగి భద్రతా సమస్యలు. చెత్తను దహనం చేయడం వల్ల విషతుల్య వాయువులు ఊపిరితిత్తుల్లోకి. ఇది కేవలం శుభ్రత లోపం కాదు ు నేరుగా ప్రజారోగ్యానికి ముప్పు. ఇక్కడ అసలు సమస్య ఒక్కటే ు చెత్తను బయట వేస్తే మన బాధ్యత ముగుస్తుందని అనుకోవడం. మన ఇంటి గుమ్మం ముందే శుభ్రంగా ఉంటే చాలు, బయట ఎలా ఉన్నా సంబంధం లేదని భావించడం. ఈ మనస్తత్వం మారాలి. నగరం మనది, వీధి మనది, కాలనీ మనది అయితే చెత్త బాధ్యత కూడా మనదే. తెలుగు రాష్ట్రాలు ఇప్పుడు నిర్ణయం తీసుకోవాల్సిన దశలో ఉన్నాయి. శుభ్రత ప్రచారాలు మాత్రమే సరిపోవు. కఠినమైన చట్టాలు, స్పష్టమైన అమలు, మరియు ప్రజల్లో బాధ్యతా భావం పెంచడం అవసరం. బెంగళూరులో చూపిన ఈ పద్ధతి "చెత్త సమస్య"ను ఒక నైతిక ప్రశ్నగా మార్చుతోంది. చెత్త వేయడం కేవలం అలక్ష్యం కాదు ు అది పరిసరాల పట్ల, సమాజం పట్ల, భవిష్యత్ తరాల పట్ల మనం చూపే నిర్లక్ష్యం. నగరం శుభ్రంగా ఉంటే ఆరోగ్యం మెరుగవుతుంది. ప్రజల్లో సౌహార్దం పెరుగుతుంది. వాతావరణం ఆరోగ్యవంతమవుతుంది. పిల్లలకు పరిగెత్తడానికి స్వచ్ఛమైన వీధులు ఉంటాయి. ఇది ఒక్క ప్రభుత్వ పని కాదు ు ప్రతి మనిషి నిర్ణయం. మనమొక శుభ్రమైన నగరంలో జీవించాలనుకుంటామా, లేక చెత్త మధ్య నడిచి ఇబ్బంది పడాలనుకుంటామా ..? జవాబు మన చేతుల్లోనే ఉంది.

# సందర్శకులను ఆకట్టుకున్న "గుజరాత్ హ్యాండీక్రాఫ్స్ ఉత్సవ్ 2025"







**శేరిలింగంపల్లి,అక్టోబర్ 30 (వార్తాప్రభ):** మాదాపూర్ లోని శిల్పా రామం లో గుజరాత్ హ్యాండీక్రాఫ్ట్స్ ఉత్సవ్ 2025 సందర్భంగా ప్రదర్శిస్తున్న చేనేత హస్తకళా ఉత్పత్తులు సందర్శకులను ఆకట్టుకుంటున్నవి. గురువారం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా సాయంత్రం కుమారి సంజన సంగీత కచేరి అలరించింది. భక్తి గీతాలు,అన్నమయ్య,రామదాసు సంకీర్తనలను ఆలపించింది. వీరికి మృదంగ సహకారం వెంకటేష్ మరియు వయోలిన్ పై నారాయణ సహకరించారు. తరువాత నాట్య గురువు ప్రశాంతివేమవరపు శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఆద్యంతం అలరించింది. తరంగం,ఒకపరి కొకపరి,బ్రహ్మాంజలి ,తిల్లాన,ఎముకు, అదిగో అల్లదిగో,రామ రామ భజన,మూషిక వాహన అష్టలక్ష్మి,ముద్దుగారే యశోద,భామాకలాపం అంశాలను కృష్ణ ప్రియా,కారుణ్యరెడ్డి,రోషిని,నాయన,శరణ్య శ్రీ,నివేద లు ప్రదర్శించి మెప్పించారు. వీరు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలు శిల్పారామం సందర్శకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

# ఆడబిడ్డ వివాహానికి పెళ్లి కానుకగా పుస్తె మెట్టెలు అందజేసిన ఈగ శ్వేతా రాజు ముదిరాజ్,

**దమ్మాయిగూడ, అక్టోబర్ 30:(వార్తా ప్రభ)** దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీ వాస్తవ్యులు పుష్ప వారి కుమార్తె శ్యామల వివాహానికి పుసై మెట్టెలు అందజేసిన మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మేడ్చల్ బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు ఈగ శ్వేతా రాజు ముదిరాజ్, మరియు ఆర్ జి కే కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్, ఈ కార్యక్రమంలో దమ్మాయిగూడ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పరామారావు, మరియు ఆర్ జి కే కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ ఆర్ జి కె కాలనీ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఈగ రాజు ముదిరాజు నూతన దంపతులను ఆశీర్వదించారు.



## వరిపైరుతో పవన్ కళ్యాణ్ కు స్వాగతం పలికిన మాజేరు రైతులు



**చల్లపల్లి/అవనిగడ్డ,అక్టోబరు 30 (వార్తాప్రభ) :** దివిసీమ పర్యటన ముగించుకుని తిరిగివెళుతున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు చల్లపల్లి మండలం పాత మాజేరులో పలువురు రైతులు వరి పైరు పట్టుకుని స్వాగతం పలికారు. పాలు పోసుకునే దశలో కంకులు రాలిపోయాయని రైతులు చెప్పగా అధికారులకు తెలియచేసి న్యాయం చేసేలా చూస్తామని హామీ ఇచ్చారు.

## పునరావాస కేంద్రాన్ని పరిశీలించి, భోజనాలు వడ్డించిన తహసీల్దార్



**పెనుగంచిప్రోలు,అక్టోబరు 30 (వార్తాప్రభ) :** శ్రీ తిరుపతమ్మ అమ్మ వారి సత్రాలల్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని పరిశీలించి, అక్కడ వున్న వారికి తహసీల్దార్ శాంతి లక్ష్మి భోజనాలు వడ్డించారు.. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ మీకు ఎలాంటి ఇబ్బందులు వున్న మా దృష్టి తీసుకురావాలని వారికి ఎంతో ధైర్యం చెప్పారు. ఈ పెనుగంచిప్రోలు లో శ్రీ తిరుపతమ్మ అమ్మ వారి సత్రాలు లో యూ.పి. స్కూల్లో, సింగారం వేళ్ళు రోడ్డు లో వున్న చింతల స్కూల్ లో పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు వున్న కూటమి నాయకులు అప్రమత్తంగా ఉండాలి- ఎమ్మెల్యే శ్రీరామ్ తాతయ్య



**పెనుగంచిప్రోలు,అక్టోబరు 30 (వార్తాప్రభ) :** తుపాన్ వరదలు వల్ల ప్రజలు ఎవరూ ఇబ్బందులు పడకూడదని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చింతల వెంకట సీతారామయ్య కు ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య సూచించారు. అధికారులను ఎప్పటికప్పుడు కలుసుకోవాలని కూటమి నాయకులు ప్రజలకు అందుబాటులో వుండాలన్నారు. ప్రజలు మన పై ఎంతో నమ్మకం తో వున్నారని ఆ నమ్మకం మనం నిలుపుకోవాలని తెలిపారు. ఎమ్మెల్యే తాతయ్య వెంట మాజీ సర్పంచ్ జిల్లే పల్లి సుదీర్ బాబు, ప్రెస్ క్లబ్ కన్వీనర్ బోళ్ల రవికుమార్, చుంచు రమేష్ బాబు, జనసేన అధ్యక్షులు తునికి పాటి శివ తదితరులు వున్నారు.

## మున్నేరు కు పెరుగుతున్న వరద

-పెనుగంచిప్రోలు బ్రిడ్జి పై రాకపోకలు నిలిపిన అధికారులు



**పెనుగంచిప్రోలు,అక్టోబరు 30 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు, మునేర్ కు పైనుంచి వరద ప్రవాహం బాగా వస్తుంది. సుమారుగా 1,50,000 క్యూసెక్కుల వరద నీరు వస్తున్నందు వలన లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు తహసీల్దార్ శాంతి లక్ష్మి, ఎం.పి.డి.ఓ. జి శ్రీను, ఎస్ ఐ అర్జున్ విజ్ఞప్తి చేస్తున్నారు. అదేవిధంగా గత సంవత్సరం వచ్చిన వరదకు తూవకాలకు పడిన గండ్లు గుండా వరద నీరు వేమవరం, అనిగండ్లపాడు గుమ్మడిదూరు వెల్లుర్తిపాడు గ్రామల మీదగా ప్రవహించే అవకాశం ఉన్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని అధికారులు సూచిస్తున్నారు.

## నష్టాన్ని అంచనా వేయుటకై డ్రోన్ సర్వే



**మైలవరం,అక్టోబరు 30 (వార్తాప్రభ) :** మొంథా తుపాన్ కారణంగా మైలవరం మండల వ్యాప్తంగా జరిగిన నష్టాన్ని అంచనా వేయుటకై ప్రభుత్వం డ్రోన్ సర్వే నిర్వహిస్తోందని స్థానిక తహశీల్దార్ అబ్దుల్ దరియా గురువారం తెలిపారు. ఈ క్రమంలో భాగంగా మండలంలోని అన్ని గ్రామాలలో డ్రోన్ సర్వే నిర్వహించి, తుఫాను కారణంగా పంటలు, గృహాలు, మౌలిక సదుపాయాలు అలాగే ఇతర ఆస్తులపై జరిగిన నష్టాన్ని నమోదు చేయడం జరిగిందన్నారు. డ్రోన్ సర్వే ఎన్టీఆర్ జిల్లా పంచాయితీ అధికారి మరియు మండల ప్రత్యేక అధికారి సమక్షములో డ్రోన్ సర్వే నిర్వహించడం జరిగిందని తహశీల్దార్ వెల్లడించారు. సేకరించిన డేటాకు సంబంధించి నివేదికను ప్రభుత్వం వారికి పంపుటకై తగిన ఏర్పాట్లు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ర్యాపిడ్ యాక్షన్ టీము సభ్యులు తహశీల్దార్ తో పాటు మైలవరం మండల అభివృద్ధి అధికారి పి. అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# 2 నుంచి వేంకటేశ్వరస్వామి పవిత్రోత్సవాలు

## -ఈఓ కందుల వేణుగోపాలరావు

● శ్రీ స్వామి వారి వార్షిక పవిత్రోత్సవ ప్రారంభకులు గుడివాడ శాసనసభ్యులు వెనిగండ్ల రాము..



**గుడివాడ,అక్టోబరు 30 (వార్తాప్రభ) :** జగన్నాథరపురంలోని వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో నవంబర్ 2వ తేదీ నుంచి 5వ తేదీ వరకు వార్షిక పవిత్రోత్సవాలు నిర్వహిస్తున్నట్లు దేవస్థాన ఈవో కందుల వేణుగోపాలరావు మరియు దేవస్థాన కమిటీ సభ్యులు తెలిపారు. శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయర్ స్వామి మంగళాశాసనములతో అత్యంత వైభవంగా జరుగనున్నయి. పవిత్రోత్సవములు లో భాగంగా 2వ తేది ఆదివారం సాయంత్రం పవిత్రోత్సవ కార్యక్రమం ప్రారంభం.. భగవత్ ప్రార్థన, పరిషత్ దక్షిణ, విష్వక్సేనపూజ, పుణ్యాహవాచనము, రక్షాబంధనము, ఋత్విక్ వరుణ, అంకురారోపణము, మృత్సంగ్రహనము, మాయా సూత్రబంధనము, అనిర్వాణి దీపస్థాపన, నివేదన, శాతెంతమెైౖ తీర్థప్రసాద గోష్ఠి 3వ తేదిన త్రయోదశి సోమవారము ఉదయం 9గం॥ల నుండి అగ్ని ప్రతిష్ఠా, యాగశాల ప్రవేశము, వేదవిన్నపము, ద్వార తోరణ కుంభరాధనము, కుంభ సంస్కారము చతుస్థానార్చన, పవిత్ర ఆదివాసము, పూర్ణాహుతి -నివేదన, తీర్థప్రసాద గోష్ఠి సాయంత్రం 6గం॥ల నుండి సామూహిక విష్ణు సహస్రనామ స్తోత్రపారాయము చతుస్థానార్చన, పవిత్ర ఆధివాస మూలమంత్ర మూర్తి మంత్ర హెూమములు పరివార ప్రాయశ్చిత్త హెూమాలు, పూర్ణాహుతి నివేదన తీర్థప్రసాద గోష్ఠి.. 4వ తేదీన చతుర్థశి మంగళవారము ఉదయం 9గం॥ల నుండి వేద విన్నపము చతుస్థానార్చన యాగశాలలో పవిత్రారోహణ, మూర్తి మంత్ర హెూమమలు -పూర్ణాహుతి తీర్థప్రసాద గోష్టి సాయంత్రం 6గం॥ నుండి విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయము చతుస్థాపనము మూర్తి కుంభ ఆరాధన, హెూమము, పూర్ణాహుతి, తీర్థప్రసాదగోష్టి 5వ తేదీన పౌర్ణమి బుధవారం ఉదయం 8 గం॥ల నుండి చతుస్థానార్చన, సర్వప్రాయశ్చిత్త హెూమములు, ద్వార తోరణ బలి, మహా పూర్ణాహుతి పవిత్ర ఆవరోహణము, కుంభప్రోక్షణ, శ్రీ స్వామి వారికి స్నవనమ, అభిషేకం ఆలంకరణ, వేద విన్నపము, నివేదన, తీర్థప్రసాద గోష్ఠి నిర్వహణ కావున భక్తులు యావన్మంది విచ్చేసి పవిత్రోత్సవములను తిలకించి తీర్థప్రసాదములు స్వీకరించి శ్రీ స్వామి వారి కృపకు పాత్రులు కావలసినదిగా ఈ.ఓ. కోరారు.

## ఉషోదయ తుమ్మల రత్నస్ ఆధ్వర్యంలో అపార్టుమెంట్స్‌కు శంకుస్థాపన..



**గుడివాడ,అక్టోబరు 30 (వార్తాప్రభ) :** స్థానిక పామర్రు రోడ్డులోని శ్రీ అష్టలక్ష్మి అమ్మవారి దేవస్థానం వద్ద నూతనంగా నిర్మించనున్న అష్టలక్ష్మి సిగ్నేచర్ టవర్స్ అపార్ట్మెంట్స్ శంకుస్థాపన కార్యక్రమం గురువారం ఉషోదయ స్కూల్ డైరెక్టర్ తుమ్మల రత్న, తిరుపతి రెడ్డిల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తుమ్మల రత్న దంపతులు మాట్లాడుతూ ఉషోదయ పబ్లిక్ స్కూల్‌ను ఆదరించినట్లు మాచే నూతనంగా నిర్మించబడుతున్న ఈ వెంచర్‌ను కూడ ప్రజలు ఆదరించాలని కోరారు. వేద పండితులు శ్రీమాన్ మురళీ కృష్ణమాచార్యులు పూజ కార్యక్రమలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ఉపాధ్యక్షుడు యలవర్తి శ్రీనివాసరావు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, ఇతర పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొని తుమ్మల రత్న దంపతులకు అభినందనలు తెలిపారు.

# పునరావాస వాసులకు నిత్యవసర సరుకులు పంపిణి





**మైలవరం,అక్టోబరు 30 (వార్తాప్రభ) :** మొంథా తుపాన్ కారణంగా ప్రభుత్వం వారు ఏర్పాటు చేసిన తుఫాను పునరావాస కేంద్రములలో నివసిస్తున్న వరద భాదిత కుటుంబాలకు ప్రభుత్వం తరపున సహాయ కార్యక్రమాలలో భాగంగా గురువారం నిత్యవసర సరుకులు, ఆర్థిక సహాయం అందజేశామని మైలవరం మండల తహశీల్దార్ అబ్దుల్ దరియా తెలిపారు. మైలవరం మండల పరిధిలో కూటమి నాయకులు ఆధ్వర్యములో మైలవరం వేములూరి వెంకటరత్నం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో మూడు పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ పునరావాస కేంద్రాలలో మొత్తం 38 భాదిత కుటుంబాలకు ప్రభుత్వం తరుపున సహాయంగా 25 కిలోల బియ్యము, 1 కిలో ఉల్లిపాయలు, 1 కిలో బంగాళాదుంపలు, 1 నూనె ప్యాకెట్, 1 కిలో కందిపప్పు, 1 కిలో పంచదార పంపిణీ చేయడం జరిగిందని వెల్లడించారు. తుఫాను భాదితుల సంక్షేమార్ధం ప్రభుత్వం చేపట్టిన ఈ సహాయ కార్యక్రమాలలో భాగంగా పునరావాస కేంద్రాలలో నివసిస్తున్న భాదిత కుటుంబాలకు రూ. 1000 ల నుంచి రూ. 3000 వరకు ఆర్థిక సహాయం నేరుగా వారి కుటుంబ ప్రధానుల బ్యాంకు ఖాతాలలో జమ చేయుటకై సంబంధిత కుటుంబాలకు సంబందించి బ్యాంకు వివరాలు సేకరించామని తెలిపారు. భాదిత కుటుంబాలకు ఆర్థిక సాయం త్వరలోనే వారి వారి వ్యక్తిగత బ్యాంకు ఖాతాల లో జమ చేయబడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ర్యాపిడ్ యాక్షన్ టీము సభ్యులు తహశీల్దార్ అబ్దుల్ దరియా, మైలవరం మండల అభివృద్ధి అధికారి పి. అనురాధ, మైలవరం స్టేషన్ హౌస్ అధికారి, ఇతర శాఖా ధికారులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆధార్.. పాఠశాలల వసతుల పై ఎం.ఈ.ఓ.ల సమీక్షా సమావేశం..



**గుడివాడ,అక్టోబరు 30 (వార్తాప్రభ) :** గుడివాడ మండలం లోని ప్రతి పాఠశాల హెచ్ఎంలు విద్యార్థుల ఆధార్ అప్ డెట్, పాఠశాల మౌలిక వసతులపై దృష్టి పెట్టి విద్యార్థులకు మంచి భోదన అందజేయాలని ఎంఇఓలు బాలాజీ, రజినీలు అన్నారు. గురువారం స్థానిక ఎంఇఓ కార్యాలయంలో మండలంలోని పాఠశాలల హెచ్ఎంలతో సమీక్షా సమావేశాన్ని ఎంఇఓలు బాలాజీ, రజనీలు నిర్వహించారు. ప్రభుత్వ అదేశాల ప్రకారం ప్రతి పాఠశాలలో 10లో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ముందుగానే ప్రణాళికలు సిద్ధం చేసుకోవలన్నారు. పాఠశాలకు కావలిసిన మౌళిక వసతులను గుర్తించి వాటి సమాచారం అందజేయాలన్నారు. ముఖ్యంగా విద్యార్థుల ఆధార్ అప్ డెట్‌ను వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పాఠశాలల హెచ్ఎంలు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మారుతున్న కాలానికి అనుగుణంగా మారుతి ఎలక్ట్రానిక్స్ మొబైల్స్ & పర్నిచర్స్ : డాక్టర్ దుట్టా





**హనుమాన్ జంక్షన్,అక్టోబరు 30 (వార్తాప్రభ) :** మారుతున్న కాలానికి అనుగుణంగా మన జీవితాలను మలచుకోవాలని సీతామహాలక్ష్మి నర్సింగ్ హెూమ్ అధినేత,ప్రముఖ డాక్టర్ దుట్టా రామచంద్రరావు అన్నారు. గురువారం ఉదయం హనుమాన్ జంక్షన్ లోని మారుతీ ఎలక్ట్రానిక్స్ మొబైల్స్ & పర్ణిచర్స్ అధునాతనంగా ఏర్పాటు చేసిన నూతన మేఘా షోరూంను డాక్టర్ దుట్టా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువతరానికి అనుగుణంగా అధునాతన టెక్నాలజీ తో ఎలక్ట్రానిక్ వస్తువులు సామాన్యులకు సైతం అందుబాటులో ఏర్పాటు చేసిన మత్తి రాంబాబు, కట్టా పవన్ కుమార్ లను ఆయన అభినందించారు. అలాగే ఎలక్ట్రానిక్ షోరూం ను గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ సోదరుడు యార్లగడ్డ సతీష్ బాబు ప్రారంభించారు. పర్నిచర్ షోరూం ను స్రవంతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వీరమాచినేని సత్యప్రసాద్ శ్రీదేవి దంపతులు ప్రారంభించారు. క్యాష్ కౌంటర్ ను పారిశ్రామిక వేత్త రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, పొట్లూరి ప్రసాద్ ప్రారంభించారు. మొబైల్స్ షోరూం ను మానవత స్వచ్ఛంద సేవా సంస్థ రాష్ట్ర కన్వీనర్ మారంబోయిన కోటేశ్వరరావు ప్రారంభించారు. హెూమ్ అప్లయన్స్ షోరూం ను సామ్ సంగ్ కృష్ణాజిల్లా డిస్ట్రిబ్యూటర్ చుండూరి వేంకటేశ్వర్లు ప్రారంభించారు. అనంతరం మహిళలు జ్యోతి ప్రజ్వలన చేశారు. అంగరంగ వైభవంగా జరిగిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన అతిథులను మారుతీ ఎలక్ట్రానిక్స్ మొబైల్స్ & పర్నిచర్స్ నిర్వాహకులు మత్తి రాంబాబు, శ్రీవాణి దంపతులు, కట్టా పవన్ కుమార్ తులసి రాణి దంపతులు అతిథులకు స్వాగతం పలికారు. 2004 ఏర్పాటు చేసిన మారుతీ ఎలక్ట్రానిక్స్ ను ఆదరించిన కస్టమర్లకు 20. సంవత్సరాల పురోగతిలో మారుతి ఎలక్ట్రానిక్స్ మొబైల్స్ & పర్నిచర్స్ మేఘా షోరూమ్ ఆదరించాలని నిర్వాహకులు కోరారు.

## మినిమం బేసిక్ వేతనదారులను ఆదుకోండి

-పవన్ కళ్యాణ్ కు మోపిదేవి దేవస్థాన సిబ్బంది వినతి



**మోపిదేవి/అవనిగడ్డ,అక్టోబరు 30 (వార్తాప్రభ) :** రాష్ట్ర వ్యాప్తంగా దేవాదాయ శాఖ పరిధిలో ని వివిధ దేవస్థానాలలో మినిమమ్ బేసిక్ వేతనం పై పనిచేస్తున్న సిబ్బందికి హెచ్ ఆర్ ఏ, డి ఏ, వార్షిక ఇంక్రిమెంట్ లు, ఐ ఆర్ వంటి అలావెన్సు మంజూరు చేసి పూర్తి వేతన శ్రేణి ఇప్పించి తమను ఆదుకోవాలని కోరుతూ మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారి దర్శనానికి విచ్చేసిన ఉప ముఖ్య మంత్రి కొణేదల పవన్ కళ్యాణ్ కు దర్శనం అనంతరం ఆలయ సిబ్బంది వినతి పత్రం అందజేశారు .ఈ కార్యక్రమం లో ఎండిఎన్ ప్రసాద్, రమేష్ బాబు, శ్రీనివాస్, సోమశేఖర్, సురేష్ బాబు, నాగరాజు, నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు

# అన్నదాతలను ప్రభుత్వం ఆదుకోవాలి

● పామర్రు మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ ●తుఫాన్ తో దెబ్బతిన్న పంటల పరిశీలన

● ఎకరాకు రూ.50 వేలు ఇవ్వాలని డిమాండ్





**తోట్లవల్లూరు,అక్టోబరు 30 (వార్తాప్రభ) :** మొంథా తుఫాను వల్ల గత మూడు రోజులుగా కురిసిన వర్షాలకు నీట మునిగి పంట నష్టపోయిన రైతాంగాన్ని తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలని, నష్టపోయిన ప్రతి ఎకరానికి రైతుకు 50 వేల రూపాయలు ప్రభుత్వం నేరుగా చెల్లించాలని పామర్రు మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ డిమాండ్ చేశారు. మండలంలోని చినపులిపాక వల్లూరు పాలెం, తోట్లవల్లూరు, భద్రిరాజుపాలెం, చాగంటిపాడు, కళ్ళం వారి పాలెం, దేవరపల్లి, తదితర గ్రామాల్లో తుఫాన్ కారణంగా నీట మునిగిన పంట పొలాలను రైతులతో కలిసి బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం ఈ ఏడాది కనీసం రైతులకు ఎరువులు కూడా పంపిణీ చేయకపోవడం వల్ల దళారుల దగ్గర అధిక రేటుకు ఎరువులు కొనుగోలు చేసి పెద్ద ఎత్తున రైతులు పెట్టుబడి పెట్టడం జరిగిందని, అయితే ఈ వర్షాల వల్ల వరి పంట నేలకొరిగి నీట మునిగి పోవడంతో తీవ్ర నష్టం వాటిల్లిందని అన్నారు. పంట పొలాలు నీట మునిగి రెండు రోజులు గడుస్తున్నా వ్యవసాయ శాఖ అధికారులు గాని, రెవెన్యూ అధికారులు కానీ పంట పొలాలను పరిశీలించి నష్టాన్ని అంచనా వేయలేదని ఆరోపించారు. వ్యవసాయ శాఖ మంత్రి అచ్చన్నాయుడు, పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా కనీసం పట్టించుకోవడంలేదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గ్రామాల్లో అధికారుల ద్వారా నష్టపోయిన రైతాంగాన్ని గుర్తించి, పంట పోయిన ప్రతి ఎకరానికి రైతులకు నేరుగా నష్టపరిహారాన్ని అందించాలని అనిల్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు జొన్నల రామ్మోహన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కళ్ళం వెంకటేశ్వర రెడ్డి, చిన పులిపాక సర్పంచ్ ఆరేపల్లి రాము, పార్టీ నాయకులు చింతలపూడి గవాస్కర్ రాజు, మోర్ల పూర్ణ ప్రసాద్, మరీదు మధుబాబు, సోలే ధర్మారావు, మైనేని తారాచంద్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికులసమస్యలు తెలుసుకున్న ఉప్పాల రాము



**పెడన,అక్టోబరు 30 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గం గుడూరు మండలం కప్పలదొడ్డి గ్రామంలోని మొంథా తుపాను ప్రభావంతో చేనేత మగ్గాల్లోకి నీరు చేరి వారం రోజులుగా ఉత్పత్తి కుంటుపడి గతంలో15 రోజులుగా భారీ వర్షాలతో పనులు లేక ఇబ్బందులు పడుతున్న కార్మికులను పరామర్శించి వారి సమస్యలను నియోజకవర్గం వైసిపి ఇంచార్జ్ ఉప్పాల రాము గురువారం తెలుసుకున్నారు. ముఖ్యంగా కప్పలదొడ్డి గ్రామ చేనేత కార్మికులు ఈ తుఫానుకు పునరావస కేంద్రాల్లో ప్రజలకు ఇస్తున్నటువంటి మూడు వేల రూపాయల నగదు మరియు బియ్యం చేనేత కార్మికులకు అందించటంతో పాటు నేతన్న నేస్తము 25000 కూడా వెంటనే ఇచ్చే ప్రయత్నం చేయాలని రెండు వందల యూనిట్ కరెంట్ సబ్సిడీని అమలు చేయాలని తెలుపటం జరిగింది. అదేవిధంగా కప్పలదొడ్డి గ్రామంలో ఉన్నటువంటి 5 చేనేత సహకార సంఘాల ముఖ్యులు ఈ కప్పలదొడ్డి గ్రామానికి ఉన్న ఇంచుమించు ఐదు కోట్ల బకాయిలు తక్షణమే ఇవ్వని ఎడల సంఘాలు ఉత్పత్తి పూర్తిస్థాయిలో కుంటుపడే స్థితికి రాబోవు రోజుల్లో వచ్చే అవకాశం ఉన్నదని ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాము సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడమే కాదు మీకు లబ్ధి చేకూరేలా ప్రయత్నం చేస్తానని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎంపీపీ సంగా మధు జడ్పీటీసీ వేముల సురేష్ పేరిశెట్టి నాగరాజు పేరిశెట్టి మధు జంపన పకీర్ తదితరులు పాల్గొన్నారు.

## దస్తావేజులు పోయినవి

ఎన్‌టిఆర్ జిల్లా, విజయవాడ, పిడబ్ల్యుడి గ్రౌండ్స్ ఎదురు, అమెరికన్ హాస్పటల్ దగ్గర, ఇందిరా టవర్స్, ఫస్టుఫ్లోరు, ఫ్లాటు నెం.505, డోరు నెం.38-1-22 కావురస్తురాలు మేరుగ రామాంజనేయులు గారి భార్య మేరుగ వరలక్ష్మి అను నేను విజయవాడ జిల్లారిజిస్ట్రారు కార్యాలయంలో రిజిస్ట్రీ కాబడిన దస్తావేజు నెం.1458/1995, 2867/1994 గల ఒరిజినల్ విక్రయ దస్తావేజులు, మరికొన్ని కాగితములు కలిగిన కవర్‌ను టూవీలర్‌కు తగిలించుకొని మా ఇంటి నుండి గవర్నర్‌పేట, లెనిన్ సెంటర్ వైపు వెళుతుండగా ది.20-10-2025వ తేదీన మార్గమధ్యంలో జారి పడిపోయినవి. వెంటనే పరిసర ప్రాంతములో వెతకగా ఎక్కడా కనపడలేదు. కావున ఎవరికైనా దస్తావేజులు కనపడిన యెడల నాకు తెలియ పరచినచో తగిన పారితోషికం అందజేయబడును. వాటిని ఎవ్వరైనా దుర్వినియోగ పరచినచో చట్టప్రకారం చర్యలు తీసుకొందునని, సదరు దస్తావేజులను ఎవరికినీ తాకట్టు పెట్టుట గానీ, అన్యాక్రాంతములు చేయుటగానీ జరిగియుండలేదని యిందుమూలముగా తెలియజేయుచున్నాను.

సెల్ నెం.9848146018

# మొంథా తుపానుకు రైతన్న కకావికలం...

## - వైఎస్సార్ సీపీ గుడివాడ నియోజకవర్గ రైతు విభాగ కన్వీనర్ పెన్నేరు



**గుడ్లవల్లేరు,అక్టోబరు 30 (వార్తాప్రభ) :** మొంథా తుపానుకు రైతన్న కకావికలమయ్యాడని వైఎస్సార్ సీపీ గుడివాడ నియోజకవర్గ రైతు విభాగ కన్వీనర్ పెన్నేరు ప్రభాకరరావు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తుపానుకు గుడివాడ నియోజకవర్గంలోని గుడ్లవల్లేరు, నందివాడ, గుడివాడ రూరల్ మండలాల్లోని వ్యవసాయ భూములలో వరి పంటను వేసి ఉన్నారన్నారు. తుఫాను వలన మూడు మండలాల్లోని ప్రతి గ్రామములోనూ వరి భూములన్నీ నేలకు అంటుకుపోయాయన్నారు. వరి ఈనిక తర్వాత పాలు పోసుకోక గాలులు కు వరి కంకులు తమ్మిలు పగిలిపోయి సుంకురాలిపోయి పాలు పోసుకొనక తప్పలుగా కనపడుచున్నవన్నారు. ఇట్టి పరిస్థితులలో సాగుచేసిన రైతులు, కౌలు రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో వరి పంట దెబ్బ తిన్న భూములను వ్యవసాయ అధికారులతో పరిశీలించి, తగు నష్టపరిహారాన్ని రైతులకు అందేటట్లుగా చేయవలసినదిగా ప్రభుత్వాన్ని ఆయన కోరారు. ఈ రోజు వరకు ఒక ఎకరాకు వరి పంట సాగు నిమిత్తం సుమారు రూ.25వేల ఖర్చులు అయ్యాయన్నారు. ఈ విషయమై ప్రభుత్వమునకు నివేదిక ద్వారా తెలియపరచి రైతాంగానికి సహాయం చేయించవలసిందిగా అధికారులను ప్రభాకరరావు కోరారు

# 31 న జిల్లాలో రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ పర్యటన

**విజయవాడ,అక్టోబరు 30 (వార్తాప్రభ) :** రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కే.ఎస్. జవహర్ శుక్రవారం ఎన్టీఆర్ జిల్లాలో పర్యటించనున్నారని ఎస్సీ కమిషన్ కార్యదర్శి ఎస్.చిన్న రాముడు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నుంచి బయలుదేరి 11 గంటలకు విస్సన్నపేటకు వస్తారని తెలియజేశారు. అనంతరం తిరువూరు మండలంలోని గనుగపాడు గ్రామానికి వెళతారని తెలిపారు.

# పెడన పట్టణ ఆర్య వైస్యులకు ఘన సత్కారం



**పెడన,అక్టోబరు 30 (వార్తాప్రభ) :** పెడన పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు మామిడి వెంకట వరప్రసాదరావు ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ (వామ్) ఆంధ్రప్రదేశ్ విభాగం కృష్ణాజిల్లా అధ్యక్షులు గా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా మామిడి ప్రసాద్ ని పెడన మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గా ప్రమాణ స్వీకారం చేసిన ఇడపలపాటి వెంకటలక్ష్మిని అఖిల భారత ఆర్యవైశ్యుల పరిరక్షణ సమితి (ఆప్స్) వ్యవస్థాపకులు డా. కొల్లూరి సత్యనారాయణ (చిన్న) పెడన పట్టణ ఆర్యవైశ్య స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు స్థానిక శ్రీ కాత్యాయని దేవి ఆలయంలో వామ్ కృష్ణాజిల్లా అధ్యక్షులు ప్రసాద్ ని పెడన ఏఎంసి డైరెక్టర్ వెంకటలక్ష్మి ని పుష్పగుచ్ఛం ఇచ్చి పూలమాల దుశ్యాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆప్స్ వ్యవస్థాపకులు డా. కొల్లూరి మాట్లాడుతూ పెడన ఏఎంసి డైరెక్టర్ గా తొలిసారి ఆర్యవైశ్య మహిళకు ఇవ్వడం ఆర్యవైశ్యులు గర్వించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులు ఆత్మకూరి సురేష్ కుమార్ కార్యవర్గ సభ్యులు ఐ వి సురేష్ బాబు సభ్యులు ఉదయగిరి గోపాల్ సంకా సురేష్ కొల్లిపర నరేంద్ర పట్టణ శ్రీ వాసవి మహిళా మండలి గౌరవ సలహాదారులు కొల్లూరి మంజులత కార్యవర్గ సభ్యురాలు కొల్లూరి అపర్ణ కేసిజిఎఫ్ వాసవి క్లబ్ పొట్టి శ్రీరాములు పెడన కార్యవర్గ సభ్యురాలు వంకదారు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పడిన వరి పంటను పైకి లేపి కట్టుకోండి



**పెడన,అక్టోబరు 30 (వార్తాప్రభ) :** తుపాను కారణంగా నేలవాలిన వరి పైరును రైతులు అవకాశాన్ని బట్టి పైకి లేపి కట్టు కోవాలని వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త డా.కే.నాగేంద్ర రావు మరియు ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తల బృందం డా.యం.వెంకట లక్ష్మి, శ్రీ.జే. యశ్వంత్ కుమార్ సూచించారు. గురువారం గూడూరు మండలాల్లో వ్యవసాయశాఖాధి కారులతో కలిసి వారు పంట పొలాలను కంకటావా గ్రామంలో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంటీయూ 1318, ఎంటీయూ 1262, బీపీటీ 5204 వరి రకాలు పూత మరియు పాలుపోసుకునే దశలో ఉన్నాయన్నారు. నిలబడి ఉన్న పొలాల్లో తాలు గింజలు ఏర్పడేందుకు అవకాశం ఉందని, ధాన్యం రంగు మారకుండా, మానిపండు, మాగుడు తెగుళ్ళు వ్యాప్తి చెందే అవకాశం ఉందన్నారు. స్వర్ణ, సంపద స్వర్ణ. వంటి వంగడాలు పాలుపోసు కునే దశలో ఉన్నట్లు గుర్తించామని, ఈ రకాల వరి పడిపోతే పొలంలో నీటిని అంతర్గత కాలు వల ద్వారా తొలగించాలని సూచించారు. నిలబడి, పడిపోయిన పొలాల్లో గింజలు రంగు మారకుండా, తెగుళ్ల వ్యాప్తి నివారణకు ఎకరానికి 200 మి.లీ. చొప్పున ప్రొపికోనజోల్ పిచికారీ చేసుకోవాలన్నారు. నిలిచిన, పడిపోయిన వరి వంటలో కంకిలో మొలకలు కనపడితే పొలాల్లో నీరు బయటకు తీసేసి 5 శాతం ఉప్పు ద్రావణం (50) గ్రాముల కల్లు ఉప్పు లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలన్నారు. తద్వారా మొలకెత్తడాన్ని, రంగుమారడాన్ని అరికట్టవచ్చన్నారు.

# శృంగారాయునిపాలెం గ్రామంలో ఏలేరు కాలువ గండి

- భయాందోళనలో గ్రామస్తులు
- వేగంగా పనులను చేపట్టిన అధికారులు



**కిర్లంపూడి,అక్టోబరు 30 (వార్తాప్రభ) :** కిర్లంపూడి మండలం ఏలేరు ప్రాజెక్టు నుంచి ఒక్కసారిగా ఏడు వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేయడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. తుఫాన్ ప్రమాదం తప్పి న్నప్పటికీ వరద ప్రమాదం తప్ప లేదని ముంపు గ్రామాల ప్రజలు అందరూ భయపడుతున్నారు. దీంతో కిర్లంపూడి తహశీల్దారు చిరంజీవి తన సిబ్బందితో వేగంగా పనులను చేపట్టారు. భూపాలపట్నం గ్రామ సర్పంచ్ వీరం రెడ్డి కాశీ బాబు కరణం బూరయ్య కాసా సంతోష్ ఆరీనే రాజేష్ పర్యవేక్షణలో పనులు చేపట్టారు ఎర్ర కాలువ కుడి గట్టు గండి పడడంతో ఇరిగేషన్ ఎమర్జెన్సీ వర్కుగా తహశీల్దారు చిరంజీవి రెవెన్యూ అధికారులు వీఆర్వో నూకరాజు అధికారులు ఉన్నారు.

# మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారిని దర్శించుకున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్





**మోపిదేవి/అవనిగడ్డ,అక్టోబరు 30 (వార్తాప్రభ) :** కృష్ణా జిల్లా , మోపిదేవిలో వేంచేసియున్న శ్రీవల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానంను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ గురువారం దర్శించుకున్నారు. స్వామివారి దర్శనానికి దేవస్థానానికి విచ్చేసిన పవన్ కళ్యాణ్ కుఆలయ సూపరిడెంట్ అచ్యుత మధుసూదన్ రావు ,ఆలయ అర్చక బృందం పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం డిప్యూటీ సీఎం ఆలయ ఆవరణలో గల నాగపుట్టలో పాలు పోసి, మొక్కుబడులు చెల్లించుకున్నారు. తదుపరి గర్భాలయంలో కొలువుదీరిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని దర్శించుకుని, విశేష పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు స్వామివారికి సంబంధించిన విశిష్ట అర్చనలు, ఆశీర్వచనాలు అందజేశారు. దర్శనానంతరం ఆలయ అధికారులు పవన్ కళ్యాణ్ ను దేవస్థాన మర్యాదలతో ఘనంగా సత్కరించి, స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి చిత్రపటాన్ని సూపరిడెంట్ అచ్యుత మధుసూదన్ రావు బహుకరించారు. మంత్రి కొల్లు రవీంద్ర, మచిలీపట్నం ఎంపి బాలశౌరి,స్థానిక ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, ఆర్టిసి చైర్మన్ కొనకళ్ళ నారాయణ రావు, మండలి వెంకట్రామ్ పలువురు కూటమి శ్రేణులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చిరు వ్యాపారులు ,స్థానికులతో పవన్ కళ్యాణ్ మాటామంతీ..







**అవనిగడ్డ,అక్టోబరు 30 (వార్తాప్రభ) :** అవనిగడ్డ నియోజక వర్గం పులిగడ్డ వద్ద రోడ్ సైడ్ కూరగాయలు, కొబ్బరి బొండాలు , చిరు వ్యాపారాలు చేసుకునే వారిని, స్థానికులను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కలుసుకున్నారు. తుపాను ప్రభావం గురించీ, వారి కుటుంబ పరిస్థితి గురించి ఆరా తీశారు. గొర్రె నాగసూరి అనే మహిళ.. భర్తను కోల్పోయాక కుటుంబ పోషణకు ఇబ్బంది పడుతున్న విషయాన్ని పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువచ్చారు. పెద్ద వెంకటేశ్వరరావు అనే వృద్ధుడికి చెందిన దెబ్బతిన్న ఇంటిని పరిశీలించి, ఇంటి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బొర్రా రాము అనే ఆటో డ్రైవర్ ను యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆకస్మికంగా తమ దుకాణాలను సందర్శించి యోగక్షేమాలు కనుక్కుని మాట కలపడంతో పాటు తమ చిన్నారులను ఎత్తుకుని తమతో ఫోటోలు దిగడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.

# తుఫాన్ వల్ల పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి-పి.వి.ఆంజనేయులు



**మైలవరం,అక్టోబరు 30 (వార్తాప్రభ) :** మొంథా తుఫాన్ వల్ల ఆర్థికంగా దెబ్బతిన్న రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి పి.వి ఆంజనేయులు డిమాండ్ చేశారు.స్థానిక రైతు సంఘం నాయకులతో కలిసి ఆయన గురువారం మండలంలోని పుల్లూరు, చంద్రగూడెం, కొత్తగూడెం గ్రామాలలో తుఫాన్ ప్రభావంతో నేలకొరిగిన వరి, పత్తి, మొక్కజొన్న తదితర పంటలను పరిశీలించారు. అనంతరం ఆంజనేయులు మాట్లాడుతూ తుఫాను ప్రభావం వల్ల చేతికొచ్చిన పంటలు దెబ్బతిన్నాయని దీంతో రైతులు పెట్టిన పెట్టుబడి కూడా రాని పరిస్థితి నెలకొందన్నారు. వరి హెక్టారుకు రూ.50 వేలు, పత్తి ఎకరానికి రూ.30 వేలు, మినుము తదితర పంటలకు ఎకరానికి రూ.20 వేలు చొప్పున ప్రభుత్వం నష్టపరిహారం కింద ఇవ్వాల ని డిమాండ్ చేశారు. పెట్టుబడి కింద బ్యాంకుల్లో తీసుకున్న పంట రుణాలను రద్దు చేసి రైతాంగాన్ని ఆర్థికంగా ఆదుకునేందుకు మరల కొత్త రుణాలు ఇవ్వాలని కోరారు.ఏ ఒక్క రైతుకు నష్టం జరగకూడదని నష్టపోయిన ప్రతి ఒక్క రైతును ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు రావుల సుబ్బారావు, రైతు సంఘం నాయకులు సిహెచ్ సుబ్బారెడ్డి, వజ్రాల శ్రీనివాసరెడ్డి, రైతులు గువ్వల కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సత్యదేవునికి ఆభరణాల వెల్లువ



**గుడ్లవల్లేరు,అక్టోబరు 30 (వార్తాప్రభ) :** గుడ్లవల్లేరు శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామివారికి గురువారం దాతల నుంచి వివిధ ఆభరణాల బహూకరణలు వెల్లువెత్తాయి. వల్లభనేని సుబ్బారావు స్మారకార్థం జానకమ్మ కుమారులు మాధవరావు, సత్యనారాయణ, రాజేంద్రప్రసాద్(యూఎస్ఏ) రూ.75వేల విలువైన వెండి చెంబు, రూ.35వేల విలువైన వెండి గొడుగు, మద్రాసు వాస్తవ్యులు అడుసుమిల్లి సుబ్బయ్య కుమార్తె కొల్లిపర సుష్మ, నాగేశ్వరరావు దంపతులు ఇత్తడి ఏకాహారతి, వెదురు చువ్వల భూచక్ర గొడుగులు, ముత్తిరెడ్డి శ్రీనివాసరరావు అండ్ బ్రదర్స్ రూ.60వేల విలువైన వెండి పళ్లెం బహూకరించారు. కార్యక్రమంలో ఎస్ఈఆర్ఎమ్ విద్యా సంస్థల చైర్మన్ వల్లభనేని వెంకట్రావు, మాజీ జెడ్పీటీసీ కొసరాజు బాపయ్యచౌదరి, నెహ్రూ పశువుల సంత కమిటీ చైర్మన్ వల్లభనేని సుబ్బారావు, ఏఎంసీ చైర్మన్ పొట్లూరి రవికుమార్, దేవస్థాన ధర్మకర్తలు మురాల నరేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

# గుడ్లవల్లేరులో రేపట్నించి ఉచిత మెగా వైద్య శిబిరం...



**గుడ్లవల్లేరు,అక్టోబరు 30 (వార్తాప్రభ) :** గుడ్లవల్లేరులోని ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాజిలిస్ట్ డాక్టర్ సి.ఎల్.వెంకట్రావు ఆధ్వర్యంలో శని, ఆదివారాలు ఉచిత వైద్య శిబిరాల్ని నిర్వహించనున్నారు. ఈ శిబిరాల్లో ఎముకలు, కీళ్లు, నడుము, దంత, గుండె, హెూమియో, బీపీ, షుగర్, థైరాయిడ్, సాధారణ, మానసిక, నేత్ర వైద్య పరీక్షల వంటి వైద్యాన్ని ప్రముఖ కార్పోరేట్, మల్టీ స్పెషాలిటీ హాస్పటల్స్‌లోని వైద్య నిపుణులచే అందించనున్నారని డాక్టర్ వెంకట్రావు గురువారం తెలిపారు. ఈ పరీక్షల్లో అవసరమైన రోగులకు ఉచిత మందులను కూడా పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు.

# తుఫాన్ వల్ల నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వ పరంగా ఆదుకుంటాము, ఏ ఒక్క రైతు ఆందోళన చెందవద్దు..

- డివిజన్, మండల అధికార్లు, సిబ్బంది తుఫాన్ సహాయక కార్యక్రమాల్లో ఎక్సలెంటుగా పని చేశారు నా కృతజ్ఞతలు, ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలి.
- పునరావాస కేంద్రాలు నుండి తిరిగి ఇంటికి వెళ్ళే కుటుంబాలకు బియ్యం, నిత్యవసర సరుకులు, కుటుంబానికి రూ 3 వేలు నగదు పంపిణీ.
- వివిధ రకాలు పంటలు నష్టాలు పారదర్శకంగా అంచనాలను రూపొందించి, ఈ నెల 31వ తేదీనాటికి పూర్తి నివేదికలు అందించాలి.
- జిల్లాలోని తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు, ఇంటింటికి వైద్య పరీక్షలు, వైద్య సేవలు ముమ్మురంగా చేపట్టాలి.
- త్రాగునీరును క్లోరినేషన్ చేసిన తర్వాతనే విడుదల చేయాలి.
- ప్రజలు కాచి చల్లార్చిన నీటిని మాత్రమే వినియోగించాలి.
- జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ...

**ఏలూరు/ నూజివీడు,అక్టోబరు 30 (వార్తాప్రభ) :** నూజివీడు మండలం రామన్నగూడెంలో గురువారం దెబ్బతిన్న మినుము పంటలు, సీడ్ కాటన్ సాగు, తుక్కులూరులో డ్యామేజీ అయిన రామిలేరు బ్రిడ్జిని, తుక్కులూరు కమ్యూనిటీ భవనంలో పునరావాస కేంద్రంలో 5 మంది బాధిత కుటుంబాలకు 25 కేజీలు బియ్యం, నిత్యవసర సరుకులు, నగదు పంపిణీ, మీర్జాపురంలో నేలకొరిగిన వరి పొలాలను సంబంధిత అధికారులు, రైతులు, గ్రామ ప్రజలుతో కలిసి జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి సుడిగాలి పర్యటనలు చేశారు. సీడ్ కాటన్ సాగు రైతులు ఏకరానికి మూడు లక్షలు రూపాయలు పెట్టుబడి పెడతామని, మాకు ఒక లక్ష రూపాయలు ఆదాయం లభిస్తుందని అయితే తుఫాన్ ప్రభావం వలన ఏకరాకు రూ 1లక్ష 50 వేలు నష్టం వాటిల్లిందని జిల్లా కలెక్టరుకు వివరించారు, మినుము పంట ఏకరాకు రూ 20 నుండి 25 వేలు పెట్టుబడి పెట్టామని అయితే తుఫాన్ వలన పంట మొత్తం నష్టం పోయామని రైతులు వివరించారు.వరి పంటలు 1061 వరిరకం పెట్టామని, ఏకరానికి రూ 30 నుండి రూ 40 వేలు పెట్టుబడి పెట్టామని బాగా పెరిగిందని, పది రోజుల్లో కోతకు వచ్చి 50 బస్తాలు దిగుబడి వస్తుందని అనుకున్నామని అయితే తుఫాన్ వలన ఏకరాకు 10 నుండి 20 బస్తాలు దిగుబడి తగ్గిపోతుందని, ఖర్చులు రెట్టింపు అవుతాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. తుక్కులూరులో డ్యామేజీ అయిన రామిలేరు బ్రిడ్జి వలన గతంలో ఇద్దరు వాగులో కొట్టుకుపోయి సురక్షితముగా బయటపడ్డారని, అయితే ఇటీవల ఒక మహిళ కొట్టుకుని పోయి మరణించిందని గ్రామ ప్రజలు వివరించారు. జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి స్పందిస్తూ బ్రిడ్జికి తాత్కాలిక మరమ్మత్తులు చేయుటకు సాధ్యసాధ్యాలను పరిశీలించి, ఈలోపు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. రానున్న రోజుల్లో శాశ్వత బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని గ్రామస్తులకు జిల్లా కలెక్టరు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ మొంథా తుఫాన్ కారణంగా జిల్లాలో ఏటువంటి ప్రాణ, పశునష్టం జరగలేదని, అయితే వివిధ రకాలు పంటలు నష్టం వాటిల్లిందని అన్నారు. అధికారులు సిబ్బంది క్షేత్రస్థాయిలో నష్టాలను పారదర్శకంగా అంచనాలను రూపొందించి పూర్తిస్థాయిలో నివేదికలు సిద్ధం చెయ్యాలని ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. అధికారులు సిబ్బంది క్షేత్రస్థాయిలో అంచనాలు రూపొందించడంలో నిమగ్నమై ఉన్నారన్నారని అన్నారు. తుఫాన్ వల్ల నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని, ఏ ఒక్క రైతు ఆందోళన చెందవద్దని ఈ సందర్భంగా రైతులకు సూచించామని తెలిపారు. డివిజన్, మండల అధికార్లు, సిబ్బంది, మీడియా ప్రతినిధులు తుఫాన్ సహాయక కార్యక్రమాల్లో ఎక్సలెంటుగా పని చేశారని ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించామన్నారు. పునరావాస కేంద్రాలు నుండి తిరిగి ఇంటికి వెళ్ళే కుటుంబాలకు 25 కేజీలు బియ్యం, నిత్యవసర సరుకులు, కుటుంబానికి రూ 3 వేలు నగదు పంపిణీ చేశామని తెలిపారు. జిల్లాలోని తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పారిశుద్ధ్య చర్యలు, ఇంటింటికి వైద్య పరీక్షలు, వైద్య సేవలు ముమ్మురంగా చేపట్టామని, అంటురోగాలు ప్రబలకుండా వైద్య అధికారులు, సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామన్నారు. పురపాలక సంఘాలు, గ్రామ పంచాయతీలు త్రాగునీరును క్లోరినేషన్ చేసి, ఒకటికి రెండుసార్లు నీటిని పరీక్షలు చేసిన తర్వాతనే త్రాగునీరును విడుదల చెయ్యాలని సూచించామన్నారు. తుఫాను ప్రభావం వల్ల నీరు కలుషితమై అంటురోగాలు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలందరూ కాచి చల్లార్చిన తాగునీటిని మాత్రమే త్రాగాలని ఈ సందర్భంగా ప్రజలకు తెలిపారు. తుఫాను, భారీ వర్షాలు కారణంగా జిల్లాలో వివిధ రకాలు పంట నష్టాలు, రహదారులు, బ్రిడ్జిలు, తదితర నష్టపోయిన పూర్తి అంచనాలను రూపొందించి, రైతులు ఏమి కోరుకుంటున్నారో పూర్తి స్థాయిలో నివేదికలను రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిస్తామని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి తెలిపారు. జిల్లా కలెక్టరు వెంట సబ్ కలెక్టరు బొల్లిపల్లి వినూత్న, జిల్లా వ్యవసాయ శాఖ జెడి షేక్ హబీబ్ భాషా, నూజివీడు మండలం ప్రత్యేక అధికారి, ఉద్యానవన శాఖ సహాయ సంచాలకులు కె.సంతోష్, డియల్డివో పులఖ%శీ%డ. వెంకటరత్నం, ఏడిఏ వై.సుబ్బారావు, తహశీల్దారు జి.బద్రు, యంపిడివో సి.రాఘవేంద్ర నాథ్, మండల ఉద్యానవన శాఖ అధికారి ఆర్.హేమ, మండల వ్యవసాయ శాఖ అధికారి పి.చెన్నైరావు, రెవిన్యూ, వివిధ శాఖలు, సచివాలయ ఉద్యోగులు, రైతులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188